ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 23, అక్టోబర్ 2022 16 పేజీలు

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ వినీత్



16లో...



## రెండో జత యూనిఫాం
# అందేనా..?

ప్రభుత్వ పాఠశాలలో అందని రెండవ జత దుస్తులు

జిల్లా విద్యాధికారులు చెప్పేది ఒకటి అమలయ్యేది మరొకటి

**ఖమ్మం(విద్యావిభాగం), ప్రభాతవార్త :** బడులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వమిచ్చే ఏకరూప దుస్తులు రెండో విడత ఇంకా అందలేదు. ఇప్పటివరకు విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో రెండు జతల ఏకరూప దుస్తులు పంపిణీ చేయకపోవడంతో పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు.

ఒక విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి, విద్యార్థినీకి రెండు జతల దుస్తులు ఇవ్వాలి. పాఠశాలకు ప్రభుత్వం విద్యార్థుల దుస్తులకు అవసరమైన వస్త్రాన్ని పంపిస్తోంది. దర్జీలు వచ్చి కొలతలు తీసుకొని కుట్టి ఇవ్వగా ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేస్తారు. ఒక జత దుస్తులకు దర్జీలకు 50 రూపాయలు చెల్లిస్తారు. ఈ ఏడాది

2 లో..



2లో...

## ఎక్సైజ్ సిబ్బందిపై సారా అమ్మకం దారుల
# దాడులు

పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలంలోని దానవాయిపేటలో శనివారం ఎక్సైజ్ శాఖ సిబ్బందిపై సారా అమ్మకం దారులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దానవాయిపేటలో సారా అమ్మకాలు సాగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ డిపూటీ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సిబ్బంది దాడులు నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 90 లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకున్నారు. సారా అమ్మకాలు సాగించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఇందులో ఒక వ్యక్తి పారిపోగా నలుగురు పట్టుబడ్డారు. గ్రామంలో సారా అమ్ముతున్నారన్న

2 లో..

## రేషన్ బియ్యానికి..
# రెక్కలు



పోలీసులకు పట్టుబడిన లారీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఒక్క రూపాయి కిలో బియ్యం అక్రమార్కులకు అక్రమ సంపాదనగా మారింది. లారీలకు లారీల రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది. అక్రమ రవాణాకు అన్ని శాఖల అధికారుల అండదండలు ఉండబట్టే యథేచ్ఛగా లారీల్లోనే రాత్రింబవళ్ల రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు అక్రమ రేషన్ బియ్యం రవాణాకు అడ్డాగా మారింది. రోజుకో లారీ చొప్పున ఇల్లెందు నుంచి కొత్తగూడెం మీదుగా పక్కనే ఉన్న మరో తెలుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, రాజమండ్రి పట్టణాలకు చేరుతున్నాయి. ఒక రోజు

ఇల్లెందు టూ కాకినాడ వయా కొత్తగూడెం

రోజుకో లారీ బియ్యం అక్రమ రవాణా

దొరికితే దొంగ లేకుంటే దొర

## మిలీషియా కమాండర్, గ్రామమిలీషియా సభ్యుడి
# అరెస్ట్

వివరాలు వెల్లడించిన రంపచోడవరం ఓఎస్‌డీ కృష్ణకాంత్

2లో...

**చర్ల, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మిలీషియా కమాండర్ ముచ్చిక భద్రూ అలియాస్ సంతోష్, సంతు,దశ్రు, అల్లూరి సీతారామరాజు జిల్లా దొరగట్టు గ్రామ మిలీషియా సభ్యు లు కొవ్వాసి మణికుమార్‌లను అరెస్టు చేసినట్లు రంపచోడవరం ఓఎస్‌డీ కృష్ణకాంత్ శనివారం తెలిపారు. వీరికి ఈ నెల 9న చింతూరు డివిజన్ ఎటపాక మండలంలోని పొంగట్టు గ్రామంలో అరెస్టు చేశారని, వీరి అరెస్టు చూపి కోర్టులో హాజరు పరచాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కార్యదర్శి ఆజాద్ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.

8 లో..



## డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన

- జిల్లా ఉద్యాన అధికారి మరియన్న

# నిబంధనలకు నీళ్లు

- పటాకుల దుకాణాల వద్ద నో ఫైర్ సేఫ్టీస్
- కనపడని అగ్నిమాపక శకటం



2 లో..

## రెండో జత యూనిఫాం అందేనా?

(మొదటి పేజీ తరువాయి..)

బాధ్యతను కొన్నిచోట్ల డ్వాక్రా మహిళా సంఘాలకు ఇచ్చారు. కరోనాతో రెండు విద్యాసంవత్సరాల్లో విద్యార్థులకు ఈ పథకానికి నోచుకోలేదు. పరిస్థితులు చక్కబడడంతో ఈ విద్యా సంవత్సరం జూన్‌లోనే ప్రత్యక్ష తరగతులు ప్రారంభించారు. విద్యార్థులకు ఆగస్టు మొదటి వారంలో ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. మంగ పిల్లలకు విద్యార్థులకు మొదటి ఏకరూప జతలో ఒక షర్టు మాత్రమే ఇచ్చారు. మిగతా ప్యాంటు ఇంతవరకు అందలేదు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏ విధంగా పంపిణీ జరిగిందో అర్థం అవుతుంది. పాఠశాలలు పున: ప్రారంభ సమయానికే అందాల్సిన దుస్తుల పంపిణీలో జాప్యం జరిగింది. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు పలుచోట్ల దుస్తుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగలేదు.

**ఛార్జీలపై దర్జీల అసంతృప్తి :**

పాఠశాల బాలబాలికల దుస్తుల తయారీలో ఒక్కో జతకు కేవలం రూ. 50 రూపాయలు చెల్లించడం అవి కూడా ఆలస్యంగా అందడం వల్ల దుస్తులు కుట్టిన దర్జీలో అసంతృప్తి నెలకొంది. వస్త్రాన్ని మాత్రమే సరఫరా చేసి వాటిని కుట్టించే బాధ్యతలను ప్రధానోపాధ్యాయులపై పెట్టకుండా విద్యార్థులకు అనువుగా ఉండే సైజుల్లో కుట్టించాలని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**దుస్తుల తయారీలో జాప్యం..:**

దుస్తుల తయారీకి ప్రభుత్వం అందించిన వస్త్రాన్ని ప్రధానోపాధ్యాయులు దర్జీలకు ఇవ్వగా వాటిని కుట్టడంలో జాప్యం జరిగి పలు పాఠశాలలో రెండో జత దుస్తులు ఇప్పటి వరకు పంపిణీ కాలేదు. కొన్నిచోట్ల 50 శాతం పంపిణీ అయ్యాయి. మరికొన్ని చోట్ల మొదటిసారి కూడా పూర్తిస్థాయిలో కాలేదు. దీంతో కరోనాకు ముందు విద్యా సంవత్సరాల్లో పంపిణీ చేసిన దుస్తులే విద్యార్థులు ధరిస్తున్న పరిస్థితి కూడా కనిపించింది.

## రేషన్ బియ్యానికి రెక్కలు

(మొదటి పేజీ తరువాయి..)

అర్ధరాత్రి ఒంటిగంటకు బయలు దేరితే మరో రోజు తెల్లవారుజామున ఐదుగంటలకు రేషన్ బియ్యం లారీలు బయలుదేరుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఇల్లెందు మున్సిపాలిటీలోని సత్యనారాయణపురం అక్రమ రవాణా బియ్యానికి ప్రధాన అడ్డాగా మారింది. పాత లారీలను ఎంపిక చేసి ఈ రవాణాకు ఉపయోగిస్తున్నారు. నల్ల టార్పాలిన్ కట్టడంతో లారీలో ఏ సరుకు ఉందో అర్థకాకుండా ఉండే విధంగా అక్రమార్కులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ ముందస్తుగానే ఆయా శాఖ అధికారులతో ఒప్పందం చేసుకొని జేబులు నింపి యదేచ్ఛగా రవాణాకు పూనుకుంటున్నట్లు వెల్లడౌతుంది. రేషన్ దుకాణాల నుంచి అమ్మకాలు చేయకుండానే గుండుగుత్తాగా బియ్యం బస్తాలను లారీల్లోకి ఎక్కించి రవాణా చేస్తున్నట్లు తెలుస్తుంది. మరో పక్క ఇల్లెందులో ప్రధాన గోదాము నుంచే లారీలు కాకినాడ, రాజమండ్రిలలోని మిల్లులకు రవాణా చేస్తున్నట్లు వినికిడి. కొందరైతే తమకున్న రేషన్ కార్డుతో బియ్యం కొనుగోలు చేసి కిలో ఐదు రూపాయలకు అమ్మకం చేయడం. ఆ తర్వాత కిలో పది చొప్పున మిల్లులకు తరలిస్తున్నట్లు కూడా సమాచారం. రెండు విధాలుగా రవాణా చేస్తున్నప్పటికీ రెవిన్యూ, పోలీసు, సివిల్‌సప్లై అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదనుగా కొందరు విలేకరుల అవతారమెత్తి అక్రమ రేషన్ బియ్యం లారీలు రవాణా అయ్యే విషయం తెలుసుకొని ఆయా లారీలను ఆపి రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి.

**దొరికితే దొంగ.. లేకుంటే దొర..**

అక్రమార్కులు దొరికితే దొంగగా, లేకుంటే దొరలా వ్యవహరిస్తున్నారు. రెండు నెలల వ్యవధిలో ఇల్లెందు నుంచి కొత్తగూడెం వరకు ఐదారు లారీల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సంఘటనలు వెలుగు చూశాయి. శనివారం వేకువజామున కూడా ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి పోలీసులు ఒక లారీని పట్టుకొని సీజ్ చేసి రవాణా బియ్యం ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరెవరు రవాణా చేస్తున్నారన్న విషయాన్ని కూఫీ లాగుతున్నట్లు సమాచారం. ఒకవైపు ఒక లారీని పోలీసులు పట్టుకోగా, మరో లారీ అదే రహదారి నుంచి బియ్యం లోడుతో వెళ్లినట్లు తెలిసింది. ఇల్లెందు పట్టణంలో కొందరు వ్యాపారులు ఇదే పనిగా తయారై అక్రమ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని తెలుస్తుంది. ఇల్లెందు పట్టణంలోని సత్యనారాయణపురంతో పాటు, వేపలగడ్డ, నిజాంపేట, చల్లసముద్రం, మర్రిగూడెం తదితర ప్రాంతాల నుంచి రవాణా చేస్తున్నట్లు సమాచారం.

# నిబంధనలకు నీళ్లు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:**

దీపావళి పండుగ అంటే అందరికీ తెలుసు బాణసంచాలు కాల్చడం అని... పటాకుల మోతతో ఊరూ వాడా... వీధి వీధి మొత్తం మారుమోగిపోయేలా బాణసంచాలు కాల్చుతూ యువకులు సందడి చేస్తారు. అయితే బాణసంచాలు విక్రయించే షాపుల వద్ద మాత్రం నిబంధనలు పాటించడం లేదనే చెప్పాలి. ఎందుకంటే బాణసంచాలు విక్రయించే షాపుల వద్ద నీళ్ల డ్రమ్ములు, ఇసుక, మంటలను అదుపు చేసే వాటిని ఖచ్చితంగా ఉంచాలి. కానీ కొంత మంది మాత్రం ఎలాంటి నిబంధనలు పాటించకుండా విక్రయిస్తున్నారు. అదే విధంగా కార్బన్‌డై ఆక్సైడ్ గ్యాస్‌ను కూడా అందుబాటులో ఉంచాలి. జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంతో పాటు రామవరం, రుద్రంపూర్, పాల్వంచ, చంద్రుగొండ తదితర ప్రాంతాల్లో బాణసంచా విక్రయ దుకాణాలు వెలిశాయి. అధికారులు ముందుగానే అన్ని రకాల అనుమతులతో పాటు నిబందనలు తప్పక పాటించాలని చెప్పినా కొంతమంది వాటిని తుంగలో తొక్కి దర్జాగా విక్రయాలు చేసుకుంటున్నారని పట్టణ ప్రజలు చెప్తున్నారు.

**- కనుచూపు మేరలో కూడా కనబడని అగ్నిమాపక శకటం...**

బాణసంచాలు విక్రయించే షాపుల వద్ద ఎంతో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఏ చిన్న పొరపాటు జరిగినా భారీ మూల్యం చెల్లించక తప్పదు అనే చెప్పాలి. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినా వెంటనే మంటలను అదుపు చేసేందుకు పరిగెత్తుకొని వచ్చే అగ్నిమాపక శకటం మాత్రం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన షాపుల వద్ద కనపడటం లేదు. ఖచ్చితంగా ఫైర్ ఇంజన్ ఉండాల్సిందే. అయినా అధికారులు మాత్రం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ పలువురు చెప్తున్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల వద్ద కనీస నిబంధనలు పాటించకపోతే ఇక మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసే షాపుల వారు అసలు ఎలాంటి నిబంధనలు పాటించరనే చెప్పాలి.

**- పటాకుల దుకాణాల వద్ద నో ఫైర్ సేఫ్టీస్**

పటాకుల దుకాణాల వద్ద చాలా మంది ఫైర్ సేఫ్టీస్ పాటించడం లేదంటూ ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది అయితే ఇంట్లోనే పటాకులను భద్రపర్చుకొని విక్రయిస్తున్నట్లు పలువురు చెప్తున్నారు. అధికారులు ఎన్ని సార్లు చెప్పినా విక్రయదారులు మాత్రం తమకేమీ ఇవి పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. తాజాగా శనివారం నాడు చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలను చూసిన డీఎస్పీ అవాక్కయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఉన్నాయంటూ వాటర్ డ్రమ్, ఇసుక బకెట్లు కనిపించకపోవడంతో దీపావళి దుకాణ నిర్వాహకులపై డీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిబంధనలు ప్రకారం వాటర్ డ్రమ్స్, ఇసుక బకెట్లు ఏర్పాటు చేయాలాన్నరు. నిబంధనలు పాటించకపోతే షాపులను మూసివేయిస్తామని హెచ్చరించారు.

# మాల్యా తండా - వీరారం డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడు?

## అర్ధాంతరంగా నిలిచిన డబుల్ రోడ్డు పనులు

## నరకయాతన పడుతున్న ప్రయాణీకులు

**మరిపెడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సాయిబాబా క్రాస్ రోడ్డు నుండి వీరారం మీదుగా విస్సంపల్లి క్రాస్ రోడ్డు వరకు పిఎంజిఎస్‌వై నిధులతో తొమ్మిది కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు వేసేందుకు గత సంవత్సరం డిసెంబర్ నెలలో అట్టహాసంగా ఎంపీ కవిత చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు. 5 కిలోమీటర్ల మేర అసంపూర్తిగా పూర్తి చేశారు. కానీ మిగిలిన సగం రోడ్డులో కంకర రాళ్లు పరచి పనులు మధ్యలోనే నిలిపివేశారు. దీంతో వాహనదారులు నానా తంటాలు పడుతూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పనులు నిలిచిపోయి 8 నెలలు కావస్తున్నా మిగిలిన పనులను నిర్మించడంలో కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కల్వర్టు గుంతలో పడి ఒకరు మృతి చెందగా, మరెందరో గాయాల పాలయ్యారు. ప్రాణాలు పోతే తప్ప రోడ్డు మరమ్మత్తులు చేపట్టరా అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ముదూళి లేవడంతో ప్రయాణం చేసే వాహనదారులకు ప్రాణసంకటంగా మారిందనటంలో అతిశయోక్తి లేదు. కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కైనందుకే మధ్యలో పనులు నిలిపివేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యలో నిలిచిన పనులను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



## ఎక్సైజ్ సిబ్బందిపై సారా అమ్మకం దారుల దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారంతో పట్టుకునేందుకు వచ్చిన ఎక్సైజ్ సిబ్బందిపై సారా అమ్మకం దారులు కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఎక్కడ నుండో వచ్చి మాపై దాడులు చేస్తారా అని ఎదురు తిరిగారు. ఎక్సైజ్ సిబ్బంది ఎంత వాధించినా వినిపించుకోకుండా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయని తెలిసింది. ఎక్సైజ్ అధికారుల ఆదేశాల ప్రకారం దాడికి పాల్పడిన వ్యక్తులపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన సీ.ఐ అశోక్ దాడికి కారకులైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మిలీషియా కమాండర్ సంతు, గ్రామమిలీషియా సభ్యుడు మణి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)

వారం రోజులుగా వారి మావోయిస్టుల జాడ తెలపాలని చిత్రహింసలకు గురి చేస్తున్నారని, పోలీసుల అదుపులో ఉన్న సంతు, మణిలకు ఎటువంటి ప్రాణహానీ తలపెట్టకుండా బేషరతుగా కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో వీరిని అరెస్టు చూపించకపోతే ఆంధ్ర, తెలంగాణకు చెందిన అధికార పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు. ఆజాద్ హెచ్చరికలతో అధికార పార్టీ నాయకులు ఆందోళన చెందారు. పోలీసులు అరెస్టు చేసిన 13 రోజుల అనంతరం అరెస్టు చూపించినట్లు ఆజాద్ లేఖన బట్టి తెలుస్తుంది. పోలీసులు అదుపులోకి తీసుకున్న క్రమంలో వీరి వద్ద 12 డిటోనేటర్లు, కర్డెన్స్‌వైర్లు, ఐరన్ ముక్కలు, ఒక ప్రెషర్ కుక్కర్ లభ్యమయ్యాయని చింతూరు పోలీసులు తెలిపారు.

## పార్కింగ్ స్థలాలలో అక్రమ కట్టడాలపై అధికారుల దాడులు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

ఒకప్పుడు మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రం కేంద్రంగా ఉండగా తర్వాత జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో మేజర్ గ్రామ పంచాయితీ నుండి పురపాలక సంఘంగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం రోడ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతుంది. ఈ క్రమంలోనే కొంతమంది వ్యాపారస్తులు రోడ్లకు ఇరువైపులా జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో భవనాలను నిర్మించుకొని అద్దెలకు ఇచ్చి నెలవారిగా ఆదాయం పొందుతున్నారు. అయితే భవనాలను అద్దెకు ఇచ్చే క్రమంలో పార్కింగ్ స్థలాలు కూడా ఏర్పాటుచేయాలి. అలా కాకుండా అధికారులకు మాత్రం పార్కింగ్ స్థలాలు చూపి అదే స్థలంలో చిన్న చిన్న గదులు ఏర్పాటుచేసి అద్దెకు ఇచ్చి నెలవారిగా ఆదాయం సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. జిల్లా కేంద్రంగా మహబూబాబాద్ ఏర్పడ్డ తర్వాత జిల్లా నలుమూలల నుండి ప్రజలు వివిధ పనుల కోసం వచ్చి వెళుతుంటారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల రాకపోకలు కూడా పూర్తి స్థాయిలో పెరిగిపోయాయి. వ్యాపారస్తులు పార్కింగ్ స్థలాలు కేటాయించకుండా ఉండడంతో వాహనదారులకు ఇబ్బందులే కాకుండా ట్రాఫిక్ పోలీసులతో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ సంఘటనలపై గత కొన్ని రోజుల నుండి వార్తా దినపత్రికలో పార్కింగ్ స్థలాలు ఎక్కడ అనే కథనం రావడంతో స్పందించిన అధికారులు శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ యూనియన్ బ్యాంకు (ఆంధ్రా బ్యాంకు) కింది భాగంలో పార్కింగ్ స్థలంలో ఉన్న గదులను కూల్చివేశారు. దీంతో ప్రజలతో పాటు వాహనదారులు ఈ ఒక్కచోటే కాకుండా పట్టణంలో మిగతా ప్రాంతాలలో కూడా పార్కింగ్ స్థలాల కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పత్తి కొనుగోలుపై సమావేశం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి పంట దిగుబడి అంచనా మేరకు కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో వానాకాలం 2022-23 సీజన్‌లో 91.385 ఎకరాలలో పత్తిపంట సాగుచేసినట్లు ఇందులో 71 లక్షల 31 వేల 80 క్వింటాళ్ల పంట దిగుబడి అంచనా ఉందని తెలిపారు. 8 శాతం తేమ కలిగిన పత్తికి క్వింటాకు 6,380 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులు నాణ్యత కలిగిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని, పత్తి కేంద్రాల వద్ద రవాణాకు వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అధికారులు వెంకటరెడ్డి, ఉమా మహేశ్వర్ రావు, లక్ష్మినారాయణ, రమేష్ రాథోడ్, నాగేశ్వరకరావు, విజయ్ కుమార్, రమణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు శాంత, ఉమ, మార్కెట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలలో పలు గ్రామాల్లో బయటపడ్డ అక్రమాలు





*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని 3 సంవత్సరాలుగా ఉపాది హామీ పనిలో చేసిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. తనిఖీలో పీడీ విద్యాచందన, ఏపీడీ శిరీషల ఆద్వర్యంలో శుక్ర, శనివారాలలో నిర్వహించారు. ఓపెన్ ఫారంలో సామాజిక తనిఖీ నిర్వహించిన బృందం మండల పరిధిలోని ఇస్లావత్ తండా, పిండిప్రోలు, కాకరవాయి, ఏదులచెరువు, సుబ్లేడు, తిరుమలాయపాలెం పలు గ్రామాల్లో 3సంవత్సరాలుగా నిర్వహించిన పనుల్లో ఎన్నో అక్రమాలు జరిగాయని, సామాజిక తనిఖీలో తేలింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 3సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనిలో పనిచేసునతన్న ఫీల్‌నడ అసిస్టెంట్లులని తొలగించి పంచాయితీ కార్యదర్శులకు బాధ్యత అప్పజెప్పి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నియమిసేనత వారు మాత్రం ఉపాధి పనులలో పూర్తి సమయాన్ని కేటాయించబడటంతో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఈసీల పర్యవేక్షణ లేకపోవడం కిందిస్థాయి సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లు ఇష్టానుసారం పనులు నిర్వహించడం వలన జరిగిన పనులకు బిల్లు చెల్లించి, బిల్లులు చెల్లించినా గాని ఫీల్‌నడ మీద పనులు జరగలేదని తనిఖీబృందం వారు గుర్తించారు. చిత్తశుదినద లేకుండా పనిచేసూనత దొరికినంత దోచుకొని అవినీతికి పాల్పడినట్లు సామాజిక తనిఖీలలో తేలింది. ఇస్లావత్ తండాలో చెయ్యని పనులకు బిల్లులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీలో తేలింది. ఏళ్ళ తరబడి రైతులు నడుస్తుననన డొంక రహదారి క్రింద కాల్వ చూపించి డబ్బులు డ్రా చేసినట్లు ఓపెన్ ఫారంలో బయటపెట్టడం జరిగింది. ఇలాంటి మండల వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. అధికారులు చూసి చూడని వివరించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిదులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తపై భార్య ఫిర్యాదుతో శనివారం టేకులపల్లి పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. ఎస్ఐ భూక్య శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన ఓ యువతి కొత్తగూడెంకు చెందిన ప్రేమ్ కుమర్‌తో రెండేళ్ల క్రితం వివాహం అయింది. కొంతకాలం నుంచి భార్యను అధనపు కట్నం తీసుకురావాలని ప్రేమ్‌కుమార్, అతని తల్లిదండ్రులు, సోదరుడు వేధిస్తుండటంతో టేకులపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆర్‌కెపురం పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ



*కామేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్ధిని, విద్యార్థులకు ఐడి కార్డులు, టై, బెల్ట్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం రత్నకిరణ్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మేకల గోపి శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యా రంగంలో రాణించి భావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశ నుండే విద్య పట్ల ముక్కువను పెంచుకోవాలని కోరారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. మంచి అలవాట్లు అలవర్చుకొని ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, నాణ్యమైన విద్యను అందించేందుకు, పాఠశాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

### బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త*
దీపావళి సందర్భంగా బాణాసంచా విక్రయ దారులు తప్పకుండా అన్ని అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని డి.యస్పీ వెంకటేశ్వరబాబుహెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో అనుమతులు తీసుకుని ఏర్పాటు చేయనున్నబాణాసంచా దుకాణ స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు బాణాసంచా దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈయన వెంట సి.ఐ వసంత్ కుమార్, యస్.ఐ విజయ, సిబ్బంది ఉన్నారు.

### 90 లీటర్ల సారాయి పట్టివేత

*చర్ల, ప్రభాతవార్త :*
ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం భద్రాచలం స్టేషన్ పరిధిలోని చర్ల మండలంలో దాడులు నిర్వహించగా నాటుసారా తయారీ చేస్తున్న ఐదుగురుపై కేసులు నమోదు చేసి 90 లీటర్ల నాటు సారాయిని, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని, నలుగురు ముద్దాయిలను అరెస్టు చేశామని, ఒకరు పరారీలో ఉన్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలియజేశారు. నాటుసారాయి తయారు చేయడానికి వాడే ముడి సరుకు అమ్ముట, సారాయి తయారు చేయడం, సారాయి రవాణా చేయడం, సారాయి అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై వివరాలు 08742252609 నెంబర్‌కు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ దాడుల్లో ఎస్సై ఎస్కే ముబషీర్అహ్మద్, హెడ్‌కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుల్స్ కే.సుధీర్, టి.బేబి, పీ.హరీష్, టి.వెంకట్, వి.హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధికి అండగా ఉంటా

*వైరా,అక్టోబర్22,ప్రభాతవార్త:*



మండల యాదవ్ సంఘం అధ్యక్షుడిగా గండగలపాడు గ్రామానికి చెందిన దొంతెబోయిన చింతయ్య పెద్ద కొడుకు దొంతెబోయిన గోపి యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యాదవ్ సంఘం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల ఫౌండేషన్ పంపిణీ చైర్మన్ దుదిమెట్ల బాలరాజు యాదవ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ , మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, రాచబండి నాగేశ్వరరావు యాదవ్, మూడుముంతల గంగులు యాదవ్, దొంతెబోయిన గోపి యాదవ్‌ని వైరా మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ మండల యాదవ సంఘం అభివృద్ధి కోసం, యాదవ ప్రజాప్రతినిధులు యాదవ్ పెద్దలతో కలిసి వారి సూచనలు, సలహాలు మేరకు ముందుకు పోతూ కృషి చేస్తానని అన్నారు. ప్రతిఒక్కరూ యాదవుల అభివృద్ధికి కృషి చేస్తూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతను అందించేందుకు పాటుపడతామని గోపియాదవ్ అన్నారు. ఈ సందర్భంగా యాదవ్ నాయకులు వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, బోళ్ళ గంగారావు, వాడపల్లి రామారావు, జవ్వాజి నాగరాజు, తోటకూర వీరబాబు యాదవ్‌తో పాటు సహకరించిన ప్రతి యాదవ్ సోదరులకు గోపి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వేపై అవగాహనా కార్యక్రమం



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త*
మండలంలో జరుగుతున్న పోడుభూముల సర్వేపై రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్, పంచాయతీ అధికారులకుఅవగాహనా కార్యక్రమాన్ని తహశీల్దార్ భద్రకాళి నిర్వహించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాయంలో ఏర్పాటుచేసిన ఈ అవగాహనా కార్యక్రమంలో పోడు వ్యవసాయం పేరుతో అడవులను ధ్వసం చేస్తున్నారని, కొత్తగా పోడు నరికే వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయటమే కాకుండా నరికిన చెట్లకు వెల కట్టి రికవరీ చేయాలని, కొత్తగాపోడు కొట్టకుండా సర్పంచులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో యస్.ఐ విజయ, యఫ్.ఆర్.ఓ శ్రీనివాసరావు, పంచాయతీ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళగూడెంలో సైడ్ డ్రైనేజీలలో పూడిక తీత

*కామేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో సైడ్ డ్రైనేజీలలో శనివారం పూడికతీత పనులను నిర్వహించారు. సర్పంచ్ లకావత్ సునీత, పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్, పుచ్చకాయల సత్యనారాయణ, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్యల సారథ్యంలో పంచాయితీ సిబ్బంది పూడికతీత పనులను నిర్వహించారు. నిల్వ నీరు, బురదను తొలగించి పరిశుభ్రపరిచారు. పరిశుభ్రత, ఆరోగ్యం వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. స్వచ్ఛతను పాటించి



వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

*కామేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం తాళ్ళగూడెం పంచాయితీలో జాతీయ పైలేరియా నిర్మూలన, నులిపురుగల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటా అందుకు సంబంధించిన మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. వెల్నెస్ సెంటర్ డా॥ లోహిత, సర్పంచ్ లకావత్, సునీత, ఏఎన్ఎం తాటి తులసి, పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ ఆద్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పంపిణీ చేశారు. మాత్రలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. పైలేరియా వ్యాధి నిర్మూలనకు నులిపురుగల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. తాము చేస్తున్న కృషికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్దానిక ఎంపీటీసీ సభ్యులు



నల్లమోతు లక్ష్మయ్య, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, ఆశా కార్యకర్త అజిత, అంగన్వాడీ టీచర్లు ఎస్ సుజాత, ప్రమీల, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడికి పరామర్శ

*చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*
మండలంలోని లింగాపురం గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తప్పెట రాజేందర్‌ను జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న శనివారం పరామర్శించారు. ఇటీవల రాజేందర్ తండ్రి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీఫ్లోర్‌లీడర్ గ్రామానికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఉప్పరపల్లి గ్రామంలో అందె లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కంది కృష్ణారెడ్డి, ఎండి.రఫి, రామ్‌రెడ్డి, నామిళ్ళ సురేష , రాజులపాటి ఉమా అశోక్, పసునూటి రమేష్, మేరుగు యాకయ్య, శ్రీను, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో పొంగులేటి విస్తృత పర్యటన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
ఖమ్మం మాజీ ఎంపీ మరియు తెరాస రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు మండలంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి అభిమానులు, తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కొమరంభీం జయంతి వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో పాత మార్కెట్ వద్ద ఉన్న కొమరం భీం విగ్రహానికి రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నంగంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సున్నం గంగా మాట్లాడుతూ .. జల్, జంగిల్, హమారా అనే నినాదాన్ని ఆదివాసీలకు తెలియజేసి ఉద్యమబాట నడిచేలా చేశారని, కొమరంభీం పోరాట స్ఫూర్తి నేటి తరాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు ఉన్నటువంటి జీవో 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, అధ్యక్షులు సోయం జోగారావు, సోయం సుబ్బు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో కొమరంభీం, ఐఏఎస్ శంకరన్ జయంతి

కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:
సింగరేణి హెడ్డాఫీస్‌లో కొమరంభీం, ఐఏఎస్ పద్మభూషణ్ ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను నిర్వహించారు. సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో పద్మభూషణ్ ఎస్ఆర్ శంకరన్ 89వ జయంతి, కొమరంభీం 122వ జయంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు డైరెక్టర్ (పా) బలరాం పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సత్యనారాయణరావు, ఆంతోటి నాగేశ్వరరావు, జీఎం పర్సనల్లు ఆనందరావు, బసవయ్య, కుమార్‌రెడ్డి, సుధాకర్‌తవు, శశిధర్‌రాజు, హనుమంతరరావు, కలవల నారాయణ, కృష్ణయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో దీపావళి సంబురాలు

పాల్వంచ, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:
స్థానిక కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో దీపావళి పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తాం

### -అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత

సారపాక ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం శనివారం రెండవ రోజు బూర్గంపహాడ్ మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో అను నిత్యం



ప్రజల కొరకు కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి సారపాక పంచాయతీ పరిధిలో విజయనగరం కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీలో పర్యటించి, రోడ్ల సమస్య, త్రాగు నీటి సమస్య, డ్రైనేజి సమస్యలు, కరెంట్ స్థంభాల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారం దిశగా స్థానిక ఈఓతో మాట్లాడి పనులను పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీను, మండల ప్రెసిడెంట్ రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల మహిళా అధ్యక్షురాలు లలిత, టిఆర్ఎస్‌కెవి నాయకులు సానుకొమ్ము శంకర్‌రెడ్డి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి ఏసోబు, పినపాక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ, నియకులు సోము లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలంలోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్



సిరిపురపు స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల యువజన అధ్యక్షులు గోనెల నాని, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షులు సోహెల్‌పాషా, మైనార్టీ మండల ఉపాధ్యక్షులు గుల్ మహ్మద్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనునాయక్, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి ఏసోబు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బర్ల సత్యనారాయణ, వేణు, పాల్గొన్నారు.

## వాసవి ప్రజ్ఞావేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవత్ గీత కంటస్థ పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



వాసవి ప్రజ్ఞావేదిక 4వ వార్షికోత్సవం సందర్భంగా వ్యవస్థాప కుడు వి.ఎన్.కేతేపల్లి ప్రవీణ్, కేతేపల్లి భవానీల ఆధ్వర్యంలో శనివారం భద్రాచలంలోని అహోబిలమఠం నందు ఎల్.ఎఫ్, సెయింట్‌పాల్స్, త్రివేణి, రూపా పాఠశాలలు, సరస్వతి శిశు మందిర్‌లోని విద్యార్థిని, విద్యార్థులకు భగవద్గీత, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి అహోబిలం ఆచార్యులు కృష్ణచైతన్య నృసింహా సేవాదళం తరుపున ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమం అనంతరం న్యాయనిర్ణేతలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్ చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చార్టర్ ప్రెసిడెంట్ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, పచ్చిపులుసు లలితకుమారి, క్లబ్ ప్రెసిడెంట్లు గుంటుపల్లి జగదీష్, శిఖాకొల్లి సుజాత, కార్యదర్శి రేపాక శ్రీనివాసరావు, గోకవరపు భవాని, రేపాక రాజ్యలక్ష్మి, గోకవరపు హరిప్రసాద్, రాయపూడి రవికుమార్ పాల్గొన్నారు. భగవత్ కంఠస్త పోటీలకు న్యాయనిర్ణేతలుగా మణుగూరు వాస్తవ్యులు రామ్మూర్తి, అన్నపూర్ణ, లక్ష్మీలు వ్యవహరించారు.

## జీకేవోసీలో వార్షిక రక్షణ పక్షోత్సవాలు

కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీకేవోసీ 53వ వార్షిక రక్షణ పక్షోత్స వాలు సందర్భంగా మేనేజర్ కరుణాకర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఏరియా జీఎం జక్కం రమేష్ పాల్గొని మాట్లాడుతూ... వార్షిక రక్షణ వారోత్సవాల్లో జీకేవోసీ మైన్‌కు గ్రూప్2లో మొదటి బహుమతి, ఓవరాల్ ఎన్విరాన్‌మెంటల్‌లో 2వ బహుమతి పొందిందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటించాలని చెప్పారు. రక్షణ విషయాలను పాటల ద్వారా నాటికల ద్వారా కళాకారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం హెచ్ఆర్‌డీ వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, జీకేవోసీ పీవో రమేష్‌లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన పోలీసులు

పాల్వంచ క్రైం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సీఐ నాగరాజు, ఎస్సై నరేష్, బూర్గంపాడు ఎస్సై సురేష్, రాఘవరెడ్డిలు రక్తదానం చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కూడా రక్తదానం చేశారు. మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేస్తూ విజయవంతం చేశారు.

## పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
పంటపొలాల్లో పురుగుమందుల వాడకంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని పురుగుమందులు పిచ్చికారి చేసిన సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని దుమ్ముగూడెం వ్యవసాయ శాఖ అధికారి ఏ.నవీన్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద రైతులతో శనివారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ .. పంటపొలాల్లో పురుగుమందులు ఉదయం 11 గంటలలోపు పిచికారి చేయాలని, సాయంత్రం 4 తరువాత మందులు స్ప్రేచేయాలని రైతులకు తెలిపారు. పురుగుమందును పిచ్చికారి చేసే ప్రతి ఒక్కరు మాస్కు, చేతులకు గ్లౌజులు ధరించాలని, రెండు రకాలకు చెందిన మందులను మందులను పిచికారి చేయాలని, పురుగు మందు పిచ్చికారి చేసే వ్యక్తి అట్టి సమయంలో బీడీ, సిగరేట్, గుట్కాలు నమలకూడదని తదితర జాగ్రత్తలను రైతులకు ఆయన వివరించారు. ఏఈవో హసీనా, పలువురు రైతులు, పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీం జయంతి ఉత్సవాలు

<u>*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

ఆదివాసుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి కొమురం భీం అని నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో కొమురం భీం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కొమురం భీం నిజాం పాలకుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసుల పక్షాన నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చాగంటి ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ వై. కృష్ణప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బుర్రా గోవర్ధన్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్. రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

**....... టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో**



అటవీ రక్షణ కోసం పోరాడిన ఆదివాసి ముద్దబిడ్డ కొమురం భీం అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కొమురం భీం జయంతి వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, కార్యదర్శి సోమ విష్ణువర్ధన్‌పాల్గొన్నారు.

## గుమ్ముడూరు సబ్‌సెంటర్‌లో వైద్య పరీక్షలు

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

బిపి, షుగర్, కాన్సర్, ఇతర వ్యాధులకు సంబంధించిన రోగులను



వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి శనివారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ, సూపర్వైజర్ రత్నకుమారి, సువర్ణ, విజయ, సృజన, శారద, విజయ కుమారి, లలిత, ఆశా కార్యకర్తలు రమణ, ఉమాదేవి, పుష్ప, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై**

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాబోధనపై ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై



అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నందమూరి నగర్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులను పాఠాల విద్యాబోదనపై అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాబోధన పట్ల నిర్లక్ష్యం చూపకూడదని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యాధికారి మందుల శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## దళితులకు ఉచిత విద్యుత్‌ను అందించాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

<u>*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

ప్రభుత్వం దళితులకు సంక్షేమ పథకాలతో పాటు ఉచిత విద్యుత్ పథకాన్ని 342 జివో ప్రకారం అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 300 ఉచిత యూనిట్ల విద్యుత్‌ను ఇవ్వాలని విద్యుత్ అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, తక్షణమే ఆపాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, మందుల మహేందర్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ వివిధ మండలాల నూతన కమిటీ ఎన్నిక

<u>*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

లంబాడ హక్కుల పోరాట సమితి (నగరభేరి) మహబూబాబాద్



జిల్లాలోని వివిధ మండలాలతో పాటు గౌరవాధ్యక్షులను ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుల బోడ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులుగా పట్టణంలోనే సాలారుతండకు చెందిన బదావత్ శ్రీను నాయక్, జిల్లా కార్యదర్శిగా భూక్యా లాల్‌సింగ్, పట్టణ గౌరవాధ్యక్షులుగా కేలోతు మల్సూర్, బయ్యారం మండలాధ్యక్షులుగా బదావత్ నరేష్, గార్ల మండలాధ్యక్షులుగా భూక్యా కాంతారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజి, వెంకన్న, సిద్ధు, సంతోష్, పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

<u>*మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

నేటి నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రంలో చేపట్టనున్న రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సురేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని విభజించి ముక్కలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పరిపాలన చేస్తుందని ప్రజ లను ఏకం చేస్తూ దేశరక్షణ కోసం కా ంగ్రెస్ పార్టీ ముందుంటుందని దానిలో భాగంగానే రాహుల్ గాంధీ మహోత్తరమైన నిర్ణయం తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత్ జోడో పాదయాత్రను చేపట్టడం జరిగి ందన్నారు. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూఇతి పరులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు.



## ప్లాస్టిక్ అమ్మకాల్లో మున్సిపల్ సిబ్బంది జోక్యం



<u>*మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

కొంతమంది ఎలాంటి అనుమతులు లేకున్నా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ దుకాణాలతో పాటు పచ్చళ్ల జాడీలు విక్రయాలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం మున్సిపాలిటీ పరిధిలో కురవి గేటు ప్రాంతంలో ఉన్న ఒక జాడీల దుకాణానికి కొనుగోలుదారులు వెళ్లగా జాడీలను కొనుగోలు చేసి బిల్లులు కావాలని దుకాణం యజమానిని అడుగుతున్న క్రమంలో దుకాణంలో ఉన్న మున్సిపల్ సిబ్బంది సుధాకర్ అనే వ్యక్తి కలుగచేసుకొని బిల్లులు ఇక్కడ ఇవ్వం కిరాణం దుకాణాలలో తీసుకోమంటూ లబ్ధిదారుని బెదిరించే విధంగా మాట్లాడారు. దీంతో అక్కడ కొంత ఘర్షణ వాతావారణం నెలకొంది. వెంటనే దుకాణం యజమాని కలుగచేసుకోవడంతో వివాదం సద్దుమనిగింది. జాడీల దుకాణంలో మున్సిపల్ సిబ్బంది జోక్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

<u>*నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*</u>

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మండలంలోని గోవిందాపూర్ ఎంపిటిసి సపావట్ దేవునాయక్ పేర్కొన్నారు. శనివారం మూడుచెక్కలపల్లి గ్రామంలో షుగర్, బీపీ వ్యాది గ్రస్తులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ే బీపీషుగర్ మాత్రల కిట్‌ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. దేశంలో ఎక్కడ లేని కేసిఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులకు కేసిఆర్ కిట్‌లు, అదేవిధంగా బీపీ షుగర్ వ్యాది గ్రస్తులకు కిట్టు అందజేసే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం అందరికి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుండటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌సి చైర్మన్ శ్రీనునాయక్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు, వెంకన్న, హుస్సేన్, బోజ్యా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్ మరణం పార్టీకి తీరని లోటు

<u>*నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*</u>

సీపీఎం పార్టీ సీనియర్ సభ్యుడు ఎండి.హబీబ్ అకాల మరణం పార్టీకి తీరని నష్టమని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కడియాల మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ సీపీఎం పార్టీ సభ్యుడు ఎండి.హబీబ్(40) ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తుల్లో ఒకడని ఆయన అకాల మరణం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆయన మృతిచెందడంతో ఆ మృతుని సమాది ముందు సీపీఎం నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కడియాల వీరాచారి, బొడిగె సమ్మయ్య, క్రాంతికుమార్, రమేష్, రవి, నాగేశ్వర్‌రావు, నెహ్రూ, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌజ్

<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*</u>

పోలీస్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌజ్ నిర్వహించారు. పోలీసు ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీస్టేషన్‌లో సిబ్బంది పనితీరు ఆయుదాల ఉపయోగం వంటి అంశాలపైన అవగాహన కల్పించారు. శాంతిభద్రతలు కాపడటంలో పోలీసుల పాత్ర వంటి అనేక అంశాలను వారికి వివరించారు. ఓపెన్ హౌజ్ ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కోతకాల పర్వదిన వేడుకలు

<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*</u>

సీఎస్ఐ చర్చిలో కోతకాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ ప్రే రూబెన్ మార్క్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దేవుడు చేసిన మేలులను బట్టి కృతజ్ఞత కలిగి ఉండాలన్నారు. ఈ వేడుకలో మినిస్ట్రీయల్ సెక్రటరి రెవ.కనకరత్నం, డయసిస్ ట్రెజరర్ కే.వి.కెనడి, మినిస్ట్రియల్ కన్వీనర్ రెవ, ఈపాల్, గ్రూప్ చైర్‌పర్సన్ రెవ.సుప్రియ, పాస్టరేట్ చైర్మన్‌లు రెవ ఈ సహోదర్, రెవ తిమోతి, రెవ ఈపి ప్రసాద్, రెవ.దయాకర్, వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్‌గౌడ్, పరకాల గ్రూప్ సెక్రటరీ జాన్సన్, డీకెన్ దీపక్ కుమారస్వామి, ఇమ్మానుయేల్, ప్రిన్సిప్, పాస్ట్రేట్ సెక్రటరి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.




## డిపో మేనేజర్‌కు సన్మానం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*



గౌతంపూర్ నుంచి పెద్దమ్మతల్లి గుడి వరకు ఆర్టీసీ బస్సు నడిపించాలని తాము కోరిన అభ్యర్థనకు స్పందించి డిపో మేనేజర్ బస్సును ఏర్పాటు చేయడం పట్ల సిటీజన్ వెల్ఫేర్ కమిటీ కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి కొదమసింహం పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం వెంకటేశ్వరరావును సన్మానించారు. పాలిటెక్నిక్ కాలేజీ వరకు నడిచే లోకల్ బస్సు సర్వీసులను ఇప్పుడు గౌతంపూర్ వరకు నడిపిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొండి గణేష్, పురుషోత్తం, మాలోత్ ఇరామణి, సతీష్ యాదవ్, చైతన్య, కల్లూరి కృష్ణ, డీకొండ దీపక్ తేజ, మందుల జయరాజ్‌లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన డిగ్రీ విద్యార్థులు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*



మండలంలోని కృష్ణవేణి డిగ్రీ కాలేజీ విద్యార్థులు డీఎస్పీ వెంకటేశ్వరబాబు సూచనల మేరకు కొత్తగూడెం ఐఎంఏ హాల్‌లోజరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ఐఎంఏ హాల్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్, , లెక్చరర్ సురేష్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నివాస ప్రాంతాల్లో మొక్కలు నాటిన కొత్వాల

*కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని నివాస ప్రాంతాల్లో పెరిగే పూల మొక్కలు మనస్సుకు చక్కటి ఆహ్లాదాన్ని ఇస్తాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో మున్సిపాలిటీ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొత్వాలతో పాటు కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. రంగురంగుల పూలతో ప్రాంతం అందంగా విరాజిల్లుతుందన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, బొందిల రాంబాబు, గడ్డం రమణ్య, గ్రామస్తులు హరి, సత్యనారాయణ, గోవిందరావు, వజ్జాల రాము, కుమ్మరికుట్ల నాగ, కొండలు, సుంకర వీరభద్రరావు, కనగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మహిళా డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని సందర్శించిన జడ్జి నీరజ

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం అదనరపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ శనివారం పాత కొత్తగూడెం గౌతంనగర్‌లో ఉన్న తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని న్యాయమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం పరిసర ప్రాంతాలతో పాటు సౌచాలయాలను పరిశీలించారు. వసతి గృహంలో వంటశాలను సందర్శించి విద్యార్థులకు పెడుతున్న మెనూ వివరాలను హాస్టల్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ నర్సు, అధ్యాపకులు, లీగల్ సర్వీసెస్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*చంద్రుగొండ, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం రాత్రి స్థానిక ఎస్సై విజయలక్ష్మీ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.



## పాల్వంచ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నరసింహాచారీ

*పాల్వంచ, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*




కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా బాణాల నరసింహాచారిని నియమిస్తూ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు తుమ్మా రాంబాబు నియామక పత్రాన్ని అందించారు. పాల్వంచ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించబడ్డ నర్సింహాచారీ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, రేణూ చౌదరి, టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తుమ్మా రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. నూకల రంగా రావు, రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, లోగాని మురళి, కొండ వెంకన్నగౌడ్, చంద్రగిరి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## టేకులవాగు ప్రాజెక్టు పరిహారంలో జరిగిన అవినీతిని వెలికి తీయాలి

*సుజాతనగర్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ, సుజాతనగర్ మండలాల సరిహద్దుల్లో ఉన్న టేకులచెరువుపై నిర్మించిన రైల్వేలైన్ పరిహారం విషయంలో అక్రమాలను



వెలికితీయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టేకులవాగు చెరువు నిర్మాణం జరిగినప్పుడు భూమి కోల్పోయిన రైతులు నష్టపరిహారం పొందియున్నారని, ఈ రైల్వేలైన్ నిర్మాణానికి సర్వే చేసిన రైల్వే సీనియర్ సివిల్ ఇంజనీర్ కొంతమంది రైతులతో లాలూచిపడి సర్వే నివేదికలో రైతుల పేర్లు చేర్చి అక్రమంగా ప్రజాధానం పొందాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు నాయక్, సుమన్ నాయక్‌లు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు పట్టుదలతో కృషిచేయాలి : అన్నామణి

*ములకలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*




బాలికలందరూ చిన్నతనం నుంచే లక్ష్యసాధనకు పట్టుదలతో కృషిచేయాలని జిల్లా లింగ సమానత్వ సమన్వయకర్త అన్నామణి అన్నారు. మండల కేంద్రమైన ములకలపల్లి కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం గుడ్‌షప్పర్డ్ సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని, చిన్నతనం నుంచే క్ష్యాన్ని ఏర్పరుచుకుని పట్టుదలతో ఉన్న శిఖరాలను చేరుకోవాలన్నారు. బాలికా సంరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆపద సమయంలో ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్లు 100, 1098లకు కాల్‌చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో 1098 చైల్డ్‌లైన్ జిల్లా సమన్వయకర్త రాజ్‌కుమార్, ఎంపీటీసీ మెహరామణి, ములకలపల్లి, జీవన్‌జ్యోతి, కేజీబీవీ పాఠశాలల హెచ్‌ఎంలు మస్తాన్, జయంత్, సక్కుబాయి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

*ములకలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా 3వేల నోటుపుస్తకాలు, 3వేల పెన్నులతో పాటు బిస్కెట్‌ప్యాకెట్లను ఆ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని ములకలపల్లి, పూసుగూడెం, సీతారాంపురం, సుబ్బనపల్లి, పాతూరు, రాజీవ్‌నగర్‌కాలనీ, గుర్రాలకుంట, పొగళ్లపల్లి పాఠశాలల విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో వీటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోతు రమేష్, పాఠశాలల హెచ్‌ఎంలు శంకర్, శ్రీనివాస్, శోభన్, జ్యోతి, వాంకుడోతు, పూసపాటి సాయికృష్ణ, దస్రు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టు భవన నిర్మాణానికి స్థలం స్వాధీన ప్రక్రియ పూర్తి

<u>*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా న్యాయస్థానానికి కేటాయించిన స్థలాన్ని కొత్తగూడెం ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ ఆదేశాల మేరకు కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అనిత, కొత్తగూడెం ఆర్డీవో స్వర్ణలత, తహసీల్దార్ రామకృష్ణ ద్వారా స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వట్టికొండ సురేష్‌బాబు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వై.బాబురావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ



కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌కూరపాటి విజయలక్ష్మీ, సుధాకర్, ఆర్ఐలు కళావతి, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాల్లో కొమరంభీం జయంతి

<u>*జూలూరుపాడు, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>

మన్యం వీరుడు, ఆదివాసీ ఆరాధ్య దైవం, గోండు బెబ్బులి పులి కొమరం భీం 121వ జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో సాయిబాబా గుడి దగ్గర నుంచి కొమరంభీం విగ్రహం వరకు అన్ని గ్రామాలకు సంబంధించిన ప్రజలు ర్యాలీగా వచ్చి తెల్లం నరసింహారావుదొర అధ్యక్షతన నిర్వహించారు. ఆదివాసీ జెండాను బచ్చల లక్ష్మయ్య ఆదివాసీ సీనియర్ ఉద్యమ నాయకుడు ఎగురవేసాడు. అనంతరం ప్రతీ ఒక్క గ్రామం నుంచి కొమరంభీం విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలతో పుష్పాంజలి ఘటించారు. వాసం శ్రీకాంత్ యువ నాయకులు మాట్లాడారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా ఆదివాసీలకు



రూ.10 లక్షలు గిరిజనబందు ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దెబోయిన రాంమూర్తి, పుల్లారావు, మోహన్, సూరారం గ్రామ ప్రజలు మల్కం వీరభద్రం, సోడె శ్రీరాం, పూనెం రాధాకృష్ణ, ఇర్పా రామారావు, పూనం సూరయ్య, కత్రం ప్రసాద్, నర్సాపురం యువకులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుంచి జూనియర్ వాలీబాల్ పోటీలు



<u>*కొత్తగూడెం/కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 7వ జూనియర్ వాలీబాల్ పోటీలను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్నట్లు, ఉదయం, రాత్రి వేళల్లో ఈ పోటీలు ఉంటాయని, బాలబాలికలకు ప్రత్యేక వసతులతో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో భాగంగా జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేందర్ త్రివేది, సోమిరెడ్డి, రజాక్, కూసన వీరభద్రం, వడ్డం సతీష్, గౌస్, దేవరగట్ల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# రిక్రూట్‌మెంట్ సెల్‌లో రోస్టర్ రిజిష్టర్ తనిఖీ చేసిన బృందం

<u>*కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో గత మూడు రోజుల నుంచి ప్రమోషన్లు, ఖాళీల రోస్టర్ రిజిష్టర్ల తనిఖీ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 20వ తేదీన ఎగ్జిక్యూటీవ్‌కి సంబంధించిన రోస్టర్ తనిఖీ, 21వ తేదీన పీఎం వింగ్‌లో నాన్ ఎగ్జిక్యూటీవ్‌కి సంబంధించిన రోస్టర్ తనిఖీ చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్‌మెంట్ సెల్‌లో ఎగ్జిక్యూటీవ్, నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల ఖాళీలకు సంబంధించిన రిపోర్టును, అలాగే రూలాఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. డైరెక్టర్లు బలరాం, సత్యనారాయణరావు, చీఫ్ ఆఫ్ లైజన్ ఆఫీసర్ ఫర్ ఎస్సీ కలవల నారాయణ, చీఫ్ లైజన్ ఆఫీసర్ ఫర్ ఎస్టీ కృష్ణయ్య, జీఎం పీపీ సుధాకర్‌రావు, జీఎం



పర్సనల్‌లు బసవయ్య, రాజేశ్వర్, భాస్కర్‌రావు, ఆంతోటి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, మాల కొండయ్య, కలవల చంద్రశేఖర్‌రావు, హాతీరాంలు పాల్గొన్నారు.




# సోషల్ ఆడిట్‌ను తిరిగి నిర్వహించాలి

## -ఎంపీపీ మట్ల నాగమణి

<u>*ములకలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*</u>



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిమామీ పథకంలో గత రెండున్నరేళ్లుగా నిర్వహించిన ఉపాధి పనులపై జరిపిన సోషల్ ఆడిట్‌ను తిరిగి నిర్వహించాలని ఎంపీపీ మట్ల నాగమణి డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీ మెహరామణిలతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. గత రెండున్నర ఏళ్లుగా మండలంలో జాతీయ ఉపాధిమామీ కింద సుమారు రూ.23కోట్ల పనులు జరిగాయని, ఈ పనుల్లో ఆరువేల మంది పైచిలుకు రైతుకూలీలు పాల్గొనగా వారిలో సగం మందిని మాత్రమే సోషల్ ఆడిట్ సభ్యులు కలిశారని, ఇంకా మిగిలిన మూడు వేలమంది రైతులను విచారించకుండానే ఓపెన్‌ఫోరం నిర్వహించారన్నారు. ఈ ఓపెన్‌ఫోరాన్ని తాము బహిష్కరించినా అధికారులు యధావిధిగా నిర్వహించారని, తూతూమంత్రంగా సాగిన సోషల్ ఆడిట్‌ను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను తామంతా కలిసి ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

<u>*చంద్రుగొండ, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>



చంద్రుగొండ మండలంలో శనివారం దీపావళి పండుగను కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలను చూసిన డీఎస్పీ అవాక్కయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఉన్నాయంటూ వాటర్ డ్రమ్, ఇసుక బకెట్లు కనిపించకపోవడంతో దీపావళి దుకాణ నిర్వాహకులపై డీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిబంధనలు ప్రకారం వాటర్ డ్రమ్స్, ఇసుక బకెట్లు ఏర్పాటు చేయాలాన్నరు. ఈ లోపు అన్ని ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించారు. లేని షాపులను మూసివేస్తామని, దుకాణదారులను హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై విజయలక్ష్మీ ఉన్నారు.

# మెగారక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ

<u>*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:*</u>

కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ అసోసయేషన్ సభ్యులు పాల్గొన్నారు. వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# ప్రతిగ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**-మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**





**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22ః** ప్రతిగ్రామంలో సమస్యల పరిష్కారానికి, మౌళికవసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని తోగ్గూడెం, ఉడతానిగుంపు, సీతానగరం, వెంకటపతినగర్, మణికంఠనగర్, మద్దులగూడెం, రాంనగర్ తదితర గ్రామాల్లో అధికారులు, ప్రజప్రతి నిధులతో కలిసి విస్రృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కక్కడే జిల్లా అధికారులతో దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతిఒక్క గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి పథంలో ఉంచేందుకు రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తుందన్నారు. ఇప్పటికేప అనేక గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో వర్థిల్లుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో అంతర్గతరోడ్లను సీసీరోడ్లుగా తయారు చేసేందుకు ప్రతిపాధనలు రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజలు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషిచేస్తానన్నారు. అందులో భాగంగానే సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, ఎంపీవో వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మిషన్‌భగీరథ డీఈ బ్రహ్మదేవ్, ఏఈ అరుధతి, విద్యుత్‌శాఖ ఏఈ వేణుగోపాల్, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్పార్టీ అధ్యక్షకార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడిరామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, పాకాల రమాదేవి, మండల, పట్టణ టీఆర్ఎస్పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీవీకే 7 గనిని సందర్శించిన ఏరియా జీఎం

**కొత్తగూడెం, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి వీకే 7 గనిని సందర్శించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి పూజలు చేసి గని వివరాలు తెలుసుకు న్నా రు. గని మేనేజర్ శంకర్, పిట్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాస్, పిట్ సెక్రటరీ శంకర్, పీ వో ఏ ఉగేందర్, గుండా రాజలింగు, దిలీప్, రజిత్, సురేష్‌లు జీఎంను సన్మానించారు. త్వరలోనే మైన్ క్లోజ్ అవుతుం దని, కా బట్టి అప్పటి వరకు జాగ్రత్తలు పాటిస్తూ డ్యూటీలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## సోలార్ పవర్‌ప్లాంట్‌ను సందర్శించిన జీఎం

**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని 37 మెగావాట్ల సోలార్ పవర్ పాంట్లను ఏరియా జీఎం జక్కం రమేష్ సందర్శించారు. రామవరంలోని 37 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను సందర్శించి, రాబోయే రోజుల్లో మరో కొత్త రెండు సోలార్ ప్లాంట్లు రానున్నాయని, వాటి సైట్స్‌ను కూడా సందర్శించినట్లు చెప్పారు. వాటి కెపాసిటీ 10.5 మెగావాట్లు, 22.5 మెగావాట్లు. అవి ఎరక్షన్ అయిన తరువాత ఏడాదిలోపు జనరేషన్‌లోకి వసేత్తయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏరియా వర్క్‌షాప్ డీవైఎస్ఈ శంకర్, అదాని పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన

**- జిల్లా ఉద్యాన అధికారి మరియన్న**

**కొత్తగూడెం, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు డిమాండ్ ఉన్న పంటల సాగు, ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యానాధికారి మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 27 జిల్లాల్లో వానాకాలం, యాసంగిలో సంబంధించి 1.78 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేసే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోందని, ఎకరానికి ఆయిల్‌ఫామ్ సాగుకు మొక్కల రాయితీ, ఎరువుల రాయితీ, అంతర పంటల సాగుకు రాయితీ, బిందుసేద్యం కోసం రాయితీలను అందజేస్తుందని అన్నారు. మొక్కలకు రూ.11600, ఎరువులు, అంతర పంటలకు ఏడాదికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాలకు అందజేస్తారు. బిందుసేద్యం కోసం రూ.20 వేలు కలిపి ఎకరానికి మొత్తం



రూ.48,400 అందజేస్తారని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 6538 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటి 1331 మంది నూతన ఆయిల్‌ఫామ్ రైతులకు మొక్కల రాయితీ, డ్రిప్ రాయితీతో పాటు అధనంగా ఎరువులకు ఒక ఎకరానికి రూ.2100, అంతర పంటల సాగు ప్రోత్సాహకంగా ఒక ఎకరానికి రూ.2100 కలిపి రూ.4200ను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని అన్నారు. జిల్లాలోని రైతులు వరికి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా అయిల్ ఫామ్ సాగు చేయాలని, ఈ యాసంగిలో చేయాల్సిన 10,324 ఎకరాల ఆయిల్‌ఫామ్ విస్తరణకు మొక్కలు, డ్రిప్ పరికరాలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయన్నారు.

## దుర్గాకళామందిర్ స్థలాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖాధికారులు



**కొత్తగూడెం, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దుర్గాకళామందిర్‌నకు సర్వే నంబర్ 142లో ఉన్న 1.20 గుంటల భూమి విషయం హైకోర్టు లో కేసు నడుస్తుందని, కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఇరుపక్షాల వారు ఆ భూమిలో ఎటువంటి మార్పులు, చేర్పులు, నిర్మాణాలు చేయకూడదు. కానీ శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో దుర్గాకళామందిర్‌కి సంబంధించిన కొందరు వ్యక్తులు వాహనాలతో లోపలికి ప్రవేశించి అక్కడున్న సామాగ్రిని తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకొని తమ సిబ్బంది అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చామని గణేష్ టెంపుల్ ఈవో సులోచన చెప్పారు. ఇందులో భాగంగా శనివారం నాడు సంబంధజత స్థలాన్ని పరిశీలించారు. సదరు వ్యక్తులు తమతో గొడవకు దిగారని, ఈ విషయాన్ని పోలీసులకు, కలెక్టర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు.

## నేడు ఆర్లగూడెంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**-పోలీసు శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆద్వర్యంలో మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ వినీత్ .జీ ఆదేశాలతో, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ సహకారంతో ఈ ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు సీ.ఐ తెలిపారు. సురక్ష మల్టీ సూపం స్పెషాలిటీ, సహస్ర చిల్డ్రన్స్ క్లీనిక్, వైద్యఆరోగ్యశాఖ సహకారంతో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ వైద్యశిభిరంలో నిష్ణాతులైన వైద్యులచే వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, పిల్లలకు సంబందించిన వైద్యులు, స్త్రీలకు సంబంధించిన వైద్యులు, ఎముకలకు సంబంధించిన వైద్యులు ఈ శిభిరంలో పాల్గొని వైద్యసేవలను అందిస్తారని, మండలంలోని ప్రజలు ఈ ఉచిత వైద్యశిభిరంలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యపరీక్షలు అనంతరం ఉచితంగా మందులు కార్యక్రమం జరుగుతుందని దుమ్ముగూడెం సీ.ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పొంగులేటి ఔదార్యం

**-నిరుపేదలకు ఆర్థిక సాయం**

**-చర్లలో విస్తృత పర్యటన**

**చర్ల ప్రభాతవార్త:**



ఇటీవల సంభవించిన గోదావరి వరదలకు సాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గోదావరి వరదలు కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలతోపాటు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలను ఓదార్చేందుకు శనివారం చర్ల మండలంలో విస్తృత పర్యటన చేసారు. మండలంలో ఆయన పర్యటన దండుపేట, కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, మొగుళ్ళపల్లి, జిపిపల్లి, వీరాపురం, సి.కత్తిగూడెం, కత్తిగూడెం, పాతచర్ల, తేగడ, సత్యనారాయణపురం, ఆర్.కొత్తగూడెం, కుదునూరు గ్రామాలలో సాగింది. మండలంలో 36 మంది బాధిత కుటుంబాలకు రూ.1.8 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేలు అందించి ఆపద కాలంలో అండగా ఉంటానని బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చారు. మొదట చర్ల మండలంలోని రాళ్లగూడెం గ్రామంలో ప్రవేశించిన ఆయనకు భారీ స్వాగతం లభించింది. సుమారు 200 మెటార్ సైకిల్స్‌పై ర్యాలీ నిర్వహించారు. పొంగులేటి పర్యటనలో జడ్పి చైర్మన్ కోరం కనకయ్య, తూళ్లూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ ఇంచార్జి తెల్లం వెంకట్రావు, టిఆర్ఎస్ చర్ల మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లంకరాజు, ముమ్మనేని అరవింద్, అజీజ్, దొడ్డి తాతారావు, సీతాపతిరాజు, పొలిన రాముడు సత్యసంపన్, పొడియం మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న పొంగులేటి

**అశ్వాపురం, అక్టోబర్22, ప్రభాతవార్త.**



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు(ఆదివారం) మండలంలోని కుర్నాపల్లికొత్తూరు, గొంది గూడెం, అశ్వాపురం, సీతారామపురం గ్రామాలలో పర్యటించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొంగులేటితో పాటు జిల్లా పరిషత చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-రక్తదానం చేసిన ఏఎస్‌పీ రోహిత్‌రాజ్**

**-మెగా రక్తదాన శిబిరంలో 140 మంది రక్తదానం**





**భద్రాచలం ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భద్రాచలం సబ్ డివిజన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఏఎస్‌పీ ఎస్.రోహిత్‌రాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మొదట ఏఎస్‌పీ రోహిత్ ఐపిఎస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పి రోహిత్ మాట్లాడుతూ.. బోర్డర్‌లో, విధి నిర్వహణలో ఎంతోమంది జవాన్లు, పోలీసుల త్యాగాల ఫలితం ఈరోజున మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని అన్నారు. శనివారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో సిఆర్పిఎఫ్ జవాన్‌లు, పోలీసు అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ సభ్యులు, కార్ యూనియన్ సభ్యులు, యువకులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు సభ్యులు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 140 మంది రక్తదానం చేశారని తెలిపారు. సేకరించి 140 యూనిట్ల రక్తాన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంకుకు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పింగళి నాగరాజు రెడ్డి, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వి.యన్ రావు, చర్ల ఎస్ఐ రాజువర్మ, సిఆర్‌పిఎఫ్ మెడికల్ ఆఫీసర్ కల్పన, సెకండ్ కమాండెంట్ కళా వీర్ యాదవ్, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, బ్లడ్ అర్గనైజేషన్ నిర్వాహకులు మహ్మద్ సిందా, కొప్పుల మురళి, మల్లెల లోకేష్, గుమ్మడి రాజు, ఎం.గణేష్, రావులపల్లి బ్లడ్ డొనార్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## వివిధ శాఖల అధికారులతో జడ్జి సమావేశం

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:**

వివిధ శాఖల అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ సమీక్షించారు. శనివారం కోర్టు హాల్‌లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, జుడీషియల్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులు వివరాలు, వివిధ అంశాల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కమరచంద్, పీపీ రాధాకృష్ణమూర్తి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ శోభను సంతరించుకున్న 'స్మార్ట్ కిడ్స్'





**ఖమ్మం (విద్యావిబాగం), అక్టోబర్ 22, ప్రభాతవార్త ః**

నగరంలోని "స్మార్ట్ కిడ్స్" పాఠశాలలో దీపావళి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు దీపాలను అలంకరించి టపాసులు కాల్చి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాలను దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ..... కాలుష్య రహిత మందు సామాగ్రిని మాత్రమే వినియోగిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని తెలిపారు. టపాసులు కాల్చేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనాధిగా వస్తున్న ఈ సాంప్రదాయాన్ని చిన్నారులకు తెలియపరచాల్సిన అవసరం ఉందని, భవిష్యత్ తరాలకు ఈ సాంప్రదాయం ఈ పండుగను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు

**ఖమ్మం (విద్యావిబాగం), అక్టోబర్ 22, ప్రభాతవార్త ః**

శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీదర్‌రావు అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీపావళిని పర్యావరణ హితంగా జరుపుకొవాలని సూచించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచకంగా దీపావళిని జరుపుకుంటారని అన్నారు. అందరి జీవితాలలో అంధకారం తొలగి వెలుగులు నిండాలని సుఖసంతోషాలతో ఉండాలన్నారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే




సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని దీపావళి సంబురాలును జరుపుకున్నారు.






## ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

**రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ డైరెక్టర్ నీలిమ**

**ఖమ్మం (విద్యావిబాగం), అక్టోబర్ 22, ప్రభాతవార్త ః**



స్థానిక వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో విద్యార్థులు దీపావళి పండుగను ఒక రోజు జరపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ దీపావళి అని అన్నారు. చిన్నారులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. మన ఆచార వ్యవహారాల పట్ల, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల, మన పండుగల యొక్క గొప్పతనాన్ని అంతేకాక ధనలక్ష్మీ పూజ చేస్తే ధన దాన్యాలు, అష్టశ్వర్యాలు సంప్రాప్తిస్తాయని ఆమె వివరించారు. దీపావళి పండుగలో బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు కాటన్ దుస్తులను మాత్రమే ధరించి టపాసులను జాగ్రత్తగా కాల్చాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లలకు వివరించారు. డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమ, కొండపల్లి శ్రీధర్‌రావు, చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలను అందించారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీనివాస్ నగర్‌లోని రెజొనెన్స్ ఎస్వీఎం పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థులు పాఠశాలకు సాంప్రదాయ వస్త్రదారణలో వచ్చి ఆకట్టుకున్నారు. లక్ష్మీదేవి పూజ చేసి పాఠశాల మొత్తం దీపాలతో అలంకరించారు. విద్యార్థులు ఒకరినొకరు మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.... ఆశ్వయుజ మాసం బహుళ అమావాస్య రోజున దీపావళి పండుగ జరుపుకోంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను, భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సింగరేణి ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ.నాసర్‌పాషా, మంగీలాల్, విద్యాసాగర్, శంకర్, చారి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:



మణుగూరు అమ్మానాన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు పిల్లారిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో మాదిరెడ్డి అమృతవల్లి తాయారమ్మ 100వ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు హాజరై తన చేతుల మీదుగా వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు పరిసరప్రాంతాల్లో పిల్లారిశెట్టి హరిబాబు, నేనుసైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు చేస్తున్న సేవలను అభినంది ంచారు. లయన్స్‌క్లబ్ సభ్యులు వన్నం కృష్ణమోహన్, నాగేశ్వరరావు, పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, మంజుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ బీసీసెల్ అధ్యక్షులుగా కొత్తపల్లి సత్యనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:

మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ బీసీసెల్ అధ్యక్షులుగా కొత్తపల్లి సత్యనారాయణను నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శనివారం నూతన బీసీసెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షులు తుమ్మా రాంబాబు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీని సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ రక్షణ నియమాలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, అశోక్, రామారావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సమస్యలు పరిష్కారించాలి

### - మణుగూరు ఏరియా జీఎంకు ఆపరేటర్ల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:



సింగరేణి సంస్థ కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ శనివారం మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డిని కలిసి ఏరియా ఈపీ సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల పదోన్నతులతో పాటు ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని ఆపరేటర్ల సంతకాలతో కూడిన వినతిపత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఎండీ.రజాక్‌పాషా, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఈపీ ఆపరేటర్లు ఎస్డీ.నాసర్‌పాషా, ఇసాక్, మహబూబ్‌జానీ, అంజి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

### - ముస్లిం సోదరుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:

ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీటవేస్తుందని, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మణుగూరు ఏరియా సీటైపు కాలనీ పీసీవోఏక్లబ్ నందు నిర్వహించిన ముస్లిం సోదరుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్నిమతాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మైనార్టీల సంక్షేమానికి నిధులు మంజూరుచేస్తుందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన జెడ్‌పీటీసీ

అశ్వాపురం,అక్టోబర్22,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని కాలవబజార్ అంగన్‌వాడి కేంద్రాన్ని శనివారం జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందజేయాలని,పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ మహించి వారు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అంగన్‌వాడీ టీచర్‌కు తెలిపారు.పిల్లలు వారి



వయస్సును బట్టి బరువు వున్నారో లేదో చూసేందుకు వారిని తూకం వేసి చూశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నాయకులు చిలకా వెంకటరామయ్య, చుంచు రామ్మూర్తి,లంకెల రమేష్,గద్దల రామకృష్ణ, గొర్రెముచ్చు వెంకటరమణ,పిట్టా శ్రీను,మద్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

అశ్వాపురం,అక్టోబర్22,ప్రభాతవార్త.

ఆదివాసి జేఏసీ మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం ఆదివాసుల ఆరాధ్యదైవం కొమురం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చింతిర్యాల క్రాస్ రోడ్డులోవున్న కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు పొడియం అనిల్‌కుమార్ మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,ఆదివాసిల హక్కులకోసం ప్రాణాన్ని ఫణంగా పెట్టి అమరుడైనాడని అన్నారు.కొమురం భీం ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బట్టీలగుంపు సర్పంచ్ బటా సత్యనారాయణ, ఆదివాసి నాయకులు బోడిక వెంకటేశ్వర్లు,చాప ముత్తయ్య, కల్లూరి నర్సింహారావు,కోరెం రామారావు, తెల్లం వెంకటేశ్వర్లు,ఊకె నాగరాజు,యలకం నాగార్జున,వర్సా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పురపాలక కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి సమావేశంలో పలుతీర్మాణాలను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో మొత్తం 38 తీర్మాణాలు, 12 టేబుల్ అంశాలకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా 2022-23 సంవత్సరానికి థాయ్‌బజార్ వేలం, డివైడర్లపై అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేయుటకు జేపి యాడ్స్ ఏజెన్సీకి వర్క్ఆర్డర్ జారీ చేయుట, పట్టణంలోని వివిధ వాటర్ సోర్స్ యందు వాటర్ ఎనాలసిస్ చేయుటకు 2022గాను వాటరర్ టెస్టింగ్ చేయుటకు తక్కువ కొటేషన్ దారుడైన ఎమ్మెస్ రీసోర్స్‌కు కేటాయించడం, కార్యాలయంలో పాత కంప్యూటర్లను తొలగించి కొత్తవాటిని కొనుగోలు చేయుట, ఇల్లెందుల పాడు చెరువు, ట్యాంక్‌బండ్ వైపు రక్షణ కవచాలు ఏర్పాటు చేయుట, ఇల్లెందులపాడు శ్మశానవాటికకు వెళ్లేందుకు నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయుట, ఆర్అండ్ఆర్ కాలనీలో ఆక్రమణలకు గురవుతున్న భూములను కాపాడుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని తదితర అంశాలను 20 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఈడీ రామకృష్ణ, ఏఈ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్, రాధాకృష్ణ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇల్లెందును అగ్రభాగాన నిలుపుదాం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పురపాలకం పరిధిలోని ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరు చేసి పురపాలక సిబ్బందికి సహకరించాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని విద్యార్థులకు తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పట్టణంలోని మార్గదర్శిని విద్యార్థులు తడి, పొడి చెత్త సేకరణపై ప్రత్యేకంగా రూపొందించిన డబ్బాలతో ఛైర్మన్, కమిషనర్‌తో పాటు విద్యార్థులు ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను ఎలా వేరుచేయాలి, తడి, పొడి చెత్త అంటే ఏమిటి అనే అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ ఇళ్లలో ఉండే తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని తమ తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని అందులో భాగగానే విద్యార్థులకు ఈ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థులతో ప్రతిజ్ఞ సైతం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్‌బాబు, సీనియర్ నాయకులు రత్నాకర్, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ అన్నారు. శనివారం పెండింగ్‌లో ఉన్న 3500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవిందర్ ఆదేశాల మేరకు ఆందోళనలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ఏర్పాటులో ముందుండి ప్రాణాలను సైతం త్యాగం చేసిన విద్యార్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థుల తమ చదువులు పూర్తైన ఫీజులు చెల్లించకపోవడం సర్టిఫికెట్స్ రాకపోవడంతో ఇళ్లకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు మార్లు విద్యార్థి సంఘాలు కళాశాల యాజమాన్యాలతో సైతం మాట్లాడామని ఈ విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వెంటనే విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయకుంటే ప్రగతి భవన్ ముట్టడి చేపడుతామని పేర్కొన్నారు.

# ఇల్లెందు పోలీస్‌స్టేషన్లో రక్తదాన శిబిరం





**ఇల్లెందు, ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో శనివారం ఇల్లెందు పోలీస్‌స్టేషన్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ఇల్లెందు డిఎస్‌పి రమణమూర్తి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో ఇల్లెందు సీఐ బానోత్ రాజు, సబ్ డివిజన్‌లోని ఇల్లెందు, టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి,గుండాల, కాచనపల్లి పోలీస్‌స్టేషన్లకు చెందిన ఎస్ఐలు, సిబ్బందితో పాటు, ఇల్లెందు పట్టణ విలేకరులు, ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని యువకులు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ పోలీసులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేత

## - 'వార్త' కథనానికి స్పందన

**- దగ్గరుండి రాత్రి వేళ పనులు చేయించిన ఛైర్మన్**





**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ప్రధాన రహదారికి మోక్షం కలిగింది. "అడుగడుగునా గుంత.. ప్రయాణించాలంటే చింత.." అనే వార్తా కథనంలో జాతీయ తెలుగు దిన పత్రిక వార్తలో ఈనెల 14న కథనం వచ్చింది. ఆ కథనానికి స్పందించిన మున్సిపల్ పాలకవర్గం రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం అర్ధరాత్రి రహదారిపై ఉన్న గుంతల్ని యుద్ధ ప్రాతిపదిక పూడ్చారు. ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. వర్క్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు, ఇంజనీరింగ్ సెక్షన్ నుంచి ఫయాజ్, మున్సిపల్ సిబ్బంది మరమ్మతులను చేపట్టారు. తాత్కాలిక మరమ్మతులే కాకుండా శాశ్వతంగా రహదారిపై తారు పరిచేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇల్లెందు వార్త

## నూతన మండల కమిటీ ఎన్నిక



**గుండాల, అక్టోబరు 22 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో శనివారం తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పూనెం శ్రీనివాస్, కార్యదర్శి వజ్జ ఎర్రయ్యల అధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గోవింద నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింత వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు జిల్లా నాయకులు ప్రకటించారు. ప్రస్తుతం జరుగుతున్న పోడుభూముల సర్వేను నిస్పక్షపాతంగా చేయాలని అర్హులైన వారందరికి పోడుభూములకు పట్టాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఈసం సాంబయ్య, కల్తి మల్లయ్య, పూనెం రాములు, మహేందర్, కె స త్యం, ఎస్ కిషన్‌రావు, ప్రభాకర్, జోషి, బుచ్చిబాబు, రాము పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర విజయవంతానికి అజ్మీర్ దర్గాలో జానీ పూజలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** భారత్ జోడో యాత్ర విజయవంతానికి అజ్మీర్ దర్గాలో కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. పట్టణానికి చెందిన ఎస్‌కె జాని ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నిర్వహించనున్న భారత్ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని పూజించినట్లు తెలిపారు. ఎస్‌కె జానీ, రాహుల్‌గాంధీ వీరాభిమాని. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి. పాదయాత్ర విజయవంతం కావాలని స్వయంగా పార్టీ కార్యకర్తల్ని తోడ్కొని రాజస్థాన్‌లోని అజ్మీర్‌కు వెళ్లి ఖాజా గరీబ్ నవాజ్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాలో చాదర్‌ను సమర్పించారు. పాదయాత్ర నిర్వహిస్తున్న రాహుల్ ఆరోగ్యం బాగుండాలని, దేశ ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్న ఆయన సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. జానీ వెంట కోటగిరి ధనరాజు, నరేష్ లోద్ వెళ్లారు.

## అమ్మవారి చీరలు వేలం పాట

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సీహెచ్‌పీలో నవరాత్రులలో భాగంగా అమ్మవారి అలంకరించిన చీరలను శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అధికారులు పాల్గొని చీరలను



పాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో డీఈ క్రిస్టోఫర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రతి సంవత్సరం వేలంపాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసిన అందరినీ అభినందించారు. ఉద్యోగులు, అధికారులు విధుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో జరిగే వేడుకలను ఇంకా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, దాట్ల శ్రీకాంత్, హేమంత్, బీస రాజు, వై.విజయ్‌కుమార్, గణేష్, రాజశేఖర్, కుమార్, దరియాసింగ్, ముఖేష్, శ్వేత పాల్గొన్నారు.

# పోలీస్ వీరుల త్యాగాలు మరువలేనివి





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. పలువురు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ పోలీస్ వృత్తి అనేక వత్తిడిలతో కూడుకున్నదని పోలీస్‌లు తమ వృత్తిధర్మం కోసం కుటుంబాలను కూడా లెక్కచేయకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. కొందరు తమ కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగాలు మరవలేనివని అన్నారు. ఈ రోజు రక్తదాన శిబిరం దాదాపు 36మంది రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. కాగా రక్తదానం చేసిన వారికి ఆయన చేతుల మీదుగా జ్యూస్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపిపి ఫణీంద్ర, ఎస్ఐలు బి రాజేష్‌కుమార్, కిషోర్ రెడ్డి, తెరాస నాయకులు మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అమిత్‌షా పుట్టినరోజు వేడుకలు



దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: దమ్మపేట మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ నాయకులు, కేంద్రమంత్రి అమిత్‌షా పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. అమిత్‌షాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్ను రామారావు, మడివి రవి, బాలాజీ, పూచి ప్రసాద్, చందు గౌడ్, మల్లిఖార్జున్, నర్సింహారావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

### ముబారక్ కుటుంబాన్ని పరామర్శ





అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో అయ్యప్పమాల ధారుల పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం స్థానిక దండాబత్తుల వీధిలో అయ్యప్ప మాలధారులు పడిపూజ మహోత్సవాన్ని ఏర్పాటు చేసుకున్నారు. స్వాముల ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్ళిన మెచ్చా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా స్వాములకు ఆయన స్వయంగా భిక్షను వడ్డించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకుడు ముబారక్ బాబ కుటుంబాన్ని పరామర్శించారు. అస్వస్థతకు గురైన ముబారక్ బాబ తల్లితో మెచ్చా మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, కోటగిరి సీతారామస్వామి, సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరి వెంకన్నబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మారప్పగూడెంలో కొమరంభీమ్ జయంతి



దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలో ఆదివాసీ యువసేన ఆధ్వర్యంలో శనివారం మన్యం వీరుడు, ఆదివాసి గోండు బొబ్బిలి కొమరం భీమ్ 121వ జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యువ నాయకులు వాడె వీరాస్వామి మాట్లాడుతూ భీమ్ నీరు, అడవి, భూమిపై సర్వహక్కులు ఆదివాసీలకు మాత్రమే చెందాలి అనే నినాదంతో నిజాం నిరంకుశత్వ పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుపాటు పోరాటం చేసిన గొప్పనాయకుడు అని అన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల కోసం, జాతి అస్తిత్వం కోసం నిరంతరం పోరాట పంథాను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాక శివశంకర్ ప్రసాద్, వాడె వీరాస్వామి, కట్టం ప్రసాద్, ఎంపిటిసి చర్రి చలపతిరావు, చేపా ప్రసాద్, ఆదివాసీ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వయ్య మృతి తీరనిలోటు



కామేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మద్దులపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ఇమ్మడి సరవయ్య దశదినకర్మలకు అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ తదితర ప్రముఖులు శనివారం పాల్గొన్నారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. సర్వయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వీరభద్రం యాదవ్, ఇమ్మడి రామానాథం, కాట్రాల రాంబాబు, గుగులోత్ గబ్బునాయక్, కాలసాని వెంకటబిక్షం, కాట్రాల వీరబాబు, గట్టికొప్పుల నారాయణరెడ్డి, జాల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

కామేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం జరిగింది. కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం వాస్తవ్యురాలు 2వ కాన్పు కొరకు నొప్పులు రావడంతో స్థానిక సబ్ సెంటర్ ఏఎన్ఎం ఉష, గోపాలపురం ఆశా కార్యకర్త కొర్ర నీల గర్భిణీ స్త్రీని 108 వాహనం ద్వారా పీహెచ్‌సికి తీసుకుని రాగా మగబిడ్డకు జన్మనిచ్చిందని డా॥ రచ్చ శ్రావణ్‌కుమార్, వి స్రవంతిలు శనివారం పేర్కొన్నారు. బిడ్డకు టీకాలు ఇచ్చి తల్లికి కేసీఆర్ కిట్‌ను అందజేశారు. సదరు గర్భిణీ స్త్రీని 108 వాహనం ద్వారా పీహెచ్‌సీకి తీసుకొచ్చారని. సదరు గర్భిణీ స్త్రీ ఉమ్మ నీరు తక్కువగా ఉన్న కారణంగా 3రోజుల పాటు ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ గ్లూకోస్‌లు ఎక్కించుకొని పెరిగిన తర్వాత గోపాలపురం వచ్చి సాధారణ కాన్పు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల తనిఖీ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానికంగా ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణ దారుల లైసెన్సులను పరిశీలించిన ఆయన వారికి పలు సూచనలు చేశారు. దుకాణ దారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పామాయిల్ గెలలు తరలిస్తున్న వాహనం పట్టివేత



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: దొంగతనం చేసిన పామాయిల్ గెలలను మినీ ఆటోవ్యాన్‌లో తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఓ వ్యాన్‌లో పామాయిల్ గెలలను పామాయిల్ ఫ్యాక్టరీకి తీసుకురాగా దొంగలించినవిగా గుర్తించిన సెక్యూరిటీ గార్డులు వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఊట్లపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఊట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలను తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తుందని అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా పంచాయతీ రహదారులు

### -పట్టించుకోని పంచాయతీ
### -కార్యదర్శి నిర్లక్ష్యానికి నిదర్శనం

కారేపల్లి, (ప్రభాతవార్త, అక్టోబర్ 22

రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు గ్రామ పంచాయతీలకు సమకూరుస్తున్నా పంచాయతీ పాలకులు సంబందిత కార్యదర్శుల నిర్లక్ష్యం కారణంగా నేడు గ్రామాల రహదారులు అధ్వాన్నంగా మారాయి. కనీసంం డ్రైడే జరపకుండా సిసి రహదారుల పక్కన రెండు అడుగుల గడ్డి మొలచినా పట్టించుకోని పంచాయతీ పాలకవర్గానికి నిదర్శనం జై త్రాం తండా పంచాయతీ. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం జైత్రాంతండా పంచాయతీలో పంచాయతీ రహదారులు పరిశీలిస్తే పాలకవర్గం పంచాయతీ కార్యదర్శి పనితీరు స్పష్టంగా అర్ధమౌతుంది. ప్రతి నెలా మంగళ, శుక్రవారాల్లో డ్రైడే నిర్వహించాల్సి ఉండగా ఈ పంచాయతీలో మాత్రం ఎక్కడా కనపడదు. ఇక వర్షాకాలం వస్తే సిమెంటు రహదారుల పైనే రెండుగడుల బురద మేట వేసి ఉంటుంది. వరదనీరు పోయే మార్గం కనపడదు, ఇక పంచాయతీ కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద గల ప్రకృతి వనాన్ని పరిశీలిస్తే అసలు సిబ్బంది ఇక్కడ పనిచేస్తున్నారా లేదా అనేది అర్థంకాని విషయంగా ఉంటుంది. పంచాయతీ సర్పంచ్‌గానీ, పంచాయతీ





కార్యదర్శిగాని పట్టించుకున్న జాడ లేదు. రహదారి మార్గంపైనే పశువులను కట్టివేయడం తోపాటు వ్యవసాయ పరికరాలు,మురికినీరు కనిపిస్తూ ఉంటాయి. మండలానికి చివరి పంచాయతీ కావడంతో అధికారుల పర్యవేక్షణ నామ మాత్రంగా ఉండటం పంచాయతీ పనులు సక్రమంగా జరగకపోవడానికి కారణంగా బావించవచ్చు. పంచాయతీ రాజ్ చట్టంలో కార్యదర్శులకు విశేష అధికారాలు ఉన్నా ఇక్కడ అములుకాకపోవడం విచారకరం. రహదారుల పక్కన వ్యవసాయ పరికరాలు గానీ,పశువులను కట్టివేయకుండా ఉండటం నియంత్రించే క్రమంలో జరిమానాలు విధించే అవకాశం ఉన్నా అమలు చేయకపోవడం పంచాయతీలో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పంచాయతీలో ఇటీవల కాలంలో సుమారు రూ. 10లక్షలకు పైగా నిదులతో అభివృద్ధి పనులు చేసామని నోటీసుబోర్డులో చెప్తున్నా పరిశీలనలో మాత్రం అన్ని లోపాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించటంతోపాటు రహదారుల పక్కన చెత్త చెదారం తొలగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టులు ప్రారంభం

వైరా,అక్టోబర్22,(ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో రూ.90వేలతో చేపట్టిన పర్మినెంట్ ప్రాజెక్ట్‌గా వంటగదికి రంగులు, మరమ్మత్తులు, రూ.30వేలతో స్పోర్ట్స్ కిట్స్‌లను జిల్లా మాజీ





గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో ఏర్పాటు చేసిన పర్మినెంట్ ప్రాజెక్ట్‌ను జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు ప్రారంభించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో అన్ని క్లబ్‌లు 4 నెలల కాలంలో మంచి సేవలు అందిస్తున్నాయని అన్నారు. విద్యార్థుక చదువుతో పాటుగా సేవాభావాన్ని కూడా అలవరచుకోవాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు అధిరోహించి రాణించాలని అన్నారు. తామందరూ కూడా ప్రభుత్వ స్కూల్‌లలోనే చదువుకున్నామని గుర్తు చేశారు. మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వరయంలో అనేక పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టామని, 4 ఫ్రీజర్ బాక్సులు, 4 బోర్లు, బస్టాండ్‌కు రంగులు, గ్రంధాలయం ఏర్పాటు, వాటర్ ట్యాంక్, కంటి ఆసుపత్రి రోగుల కోసం ఉచిత వ్యాన్ సౌకర్యం తదితర ప్రాజెక్టులతో పాటుగా కాలేజ్ వాటర్ ట్యాంకు, ఫిల్టర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో డ్రైనేజీ లక్ష రూపాయలతో నిర్మించామని తెలిపారు. దాదాపు వైరాలో రూ.25లక్షలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టామని తెలిపారు. అనంతరం గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా క్లబ్‌లు సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వైరా మండలం గొల్లపూడి గ్రామం వృద్ధాశ్రమంలో రూ.11వేలతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు వృద్ధులకు చీరలను డాక్టర్ పెంట్యాల భాస్కర్‌రావు, గవర్నర్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా అందించారు. అనంతరం తాటిపూడి హమాలి వర్కర్స్‌కు త్రాగునీటి నిమిత్తం వాటర్ ఫిల్టర్‌ను శాంతినగర్ హైస్కూల్‌లో పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులను అందించారు. వైరా వాసవి కళ్యాణ మండపంలో నలుగురు నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌లు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో అందించారు. వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో జరిగిన సభా కార్యక్రమంలో కె.ప్రత్యూష, ఏఆరసిస కుర్షిత్ పాషా, ప్రిన్సిపాల్ కె.విజయరత్నమాల, వైస్ ప్రిన్సిపాల్ శివకుమారి, టీచర్లు కుసుమ, ఈశ్వరి, స్వప్న, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పి.బంధ



సాగర్‌రెడ్డి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి దుబ్బాక వెంకటరెడ్డి, లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, గంగవరపు కిషన్, జోన్ చైరనమన్ లగడపాటి ప్రభాకర్, రీజన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, మైక్రో క్యాబినెట్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉయ్యూరు రామకృష్ణ, టీచర్ రామకృష్ణ, కొల్లా రాంబాబు, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి



సత్యంబాబు, పులి కృష్ణార్జున్‌రావు, షేక్ రఫి, ఏపూరి రాజారావు, నంబూరి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, గజ్జల కృష్ణమూర్తి, అబ్బూరి రమేష్, మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు, సూతకాని శ్రీకాంత్, కాటేపల్లి రామకృష్ణ, పెనుగొండ ఉపేంద్రరావు, కొమ్మినేని శివప్రసాద్, ఏదునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా బోధకాల నివారణకు మందులు పంపిణీ

వైరా,అక్టోబర్22,(ప్రభాతవార్త:

వైరా 5వ వార్డులో శనివారం ఫైలేరియా బోధకాల నివారణకు మందులు పంపిణీ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత వైద్య సిబ్బందితో ఇంటింటికి తిరుగుతూ మందులు పంపిణీ చేపట్టారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫైలేరియా బోధకాలు నివారణకు సర్వే నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ



చేపట్టడం జరిగిందన్నారు. ఫైలేరియా బోధకాలు నివారణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ రేణుక, అంగన్‌వాడీ శారద తదితరులు పాల్గొన్నారు.




## కొమరం భీమ్ ఆశయాల సాధన కోసం పోరాడాలి

కారేపల్లి, (ప్రభాతవార్త, అక్టోబర్ 22



ఆదివాసీల జీవన విదానాన్ని మెరుగు పరిచే క్రమంలో పోరాటం చేసిన ఆదివాసీ కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరు అమలు చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పూనెం శివరాం, ప్రధాన కార్యదర్శి కల్తి రాంప్రసాద్ అన్నారు. పోలీస్‌స్టేషన్ సమీపంలో గల భీమ్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసారు. ప్రత్యేకమైన ఆదివాసీ రాజ్యం కోసం పోరాటం చేసిన ఆయన ఆశయాలు నేటికి యువతకు మార్గదర్శకాలుగా ఉన్నాయన్నారు. గిరిజనులు పవిత్రంగా భావించే ఆశ్వీయుజమాసంలో కొమరం బీమ జయంతిని జరుపుకుంటున్నారన్నారు. తమకు జీవనాధారమైన అడవి నుండి తరిమివేసే ప్రభుత్వ విదానాలకు చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు బొర్రా ప్రసాద్, యెట్టి సత్యనారాయణ, ఈసం భాస్కర్, జబ్బ శివరాం, పాయం నాగరాజు, కల్తీ అరుణ్‌కుమార్, చీమల శ్రీను, గలిగ రాకేష్ పాల్గొన్నారు.

## సత్యానికి పోటు ప్రసాద్ నివాళులు

వైరా,అక్టోబర్22,(ప్రభాతవార్త:

బ్రాహ్మణపల్లిలో ఏనుగంటి సత్యం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, బ్రాహ్మణపల్లి వచ్చి సత్యం భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. సత్యం కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్యంకి నివాళి అర్పించిన వారిలో జితేందర్‌రెడ్డి, యర్ర బాబు, మిట్టపల్లి రాఘవరావు,



గారపాటి అశోక్, చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, దొండపాటి రమేష్, బండారుపల్లి ముత్తయ్య, కొండా రామకృష్ణ, గుంటుపల్లి సత్యంబాబు, మోదుగు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి బూత్, వార్డు సభ్యుల ఎన్నిక

వైరా,అక్టోబర్22,(ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కోఆర్డినేటర్ ధర్మసోత్‌రామ్‌నాయక్ ఆధ్వర్యంలో గతంలో షర్మిల ఆధ్వర్యంలో గడపగడపకు వైఎస్ఆర్‌టిపి వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, కొణిజర్ల, కారేపల్లి మండలాల బూత్, వార్డు సభ్యులను ఎన్నుకోడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంబూరు వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైఎస్ఆర్‌టిపి



నాయకులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్‌నాయక్, మండల అధ్యక్షులు బూత్ కమిటీలు నిర్వహించడంలో దాదాపుగా 50% పూర్తి చేయడం జరిగిందని మండల అధ్యక్షులు తెలియజేశారు. ఈ సమావేశంలో కారేపల్లి మండల అధ్యక్షులు తాళ్ళూరు రాంబాబు, ఏన్కూరు మండల అధ్యక్షులు నిర్మల మాధవరెడ్డి, జూలురుపాడు మండల అధ్యక్షులు ధూపాటి వెంకటరాజు, ఏన్కూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిఎస్.లాలు, వైరఆ మండల యూత్ నియోజకవర్గ అధ్యక్షులు ఇడుపుల రాజు, కొణిజర్ల మండల అధ్యక్షులు తప్పెట్ల జకరయ్య, టౌన్ అధ్యక్షులు తెల్లపోలు నర్సింహారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేద్దాం

*కల్లూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త*

రాహుల్‌గాంధీలో భారత్‌జోడో యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి దామాల రాజు నివాసం వద్ద శనివారం జోడో యాత్రకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. మక్తల్ నుండి నేడు ప్రారంభమవుతున్న



యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి లక్కిరెడ్డి గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామాల రాజు, గునుకుల ఈశ్వరరావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ నాయక్, ముస్లిం మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు కర్నాటి వెంకటరెడ్డి, మైనార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జానీపాషా, ఎస్సీ సెల్ నాయకులు కంభం నాగేశ్వరరావు, సీతారాములు, చల్లా ఆదినారాయణ, కృష్ణ, రవీంద్రబాబు తదితరులున్నారు.

# తొలగించిన జోన్లను యథావిధిగా కలపాలి

## - కేన్ కమీషనర్‌కు వినతి

*కల్లూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త*

కల్లూరు కాకతీయ షుగర్స్ ఫ్యాక్టరీ పరిధిలో గతంలో తొలగించిన అశ్వారావుపేట, వైరా రైట్ జోన్‌తో పాటు పలు జోన్లను యధావిధిగా కలపాలని, ఈ ఫ్యాక్టరీ పరిధిలోగల పలు ప్రాంతాల బాధిత రైతులు, సిడిసి మెంబర్ వాసిరెడ్డి నరసింహారావు, రైతు సమాఖ్య అధ్యక్షుడు గుగులోత్ ప్రసాద్, శీలం కృష్ణారెడ్డి, యర్రమల రవీందర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, అన్నం కోటిరెడ్డి, ఎం. హనుమంతరావు,



రైతులు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో రైతులు హైద్రాబాద్‌లో రాష్ట్ర కెన్ కమీషనర్ భద్రు నాయక్‌ను కలిసి కమీషనర్‌కి శనివారం వినతిపత్రం సమర్పించారు. కాకతీయ షుగర్ పరిధిలో గల రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని గతంలో తొలగించిన జోన్లను యధావిధిగా కలపాలని, ఫ్యాక్టరీ పరిధిలో గల అశ్వారావుపేట, వైరా రైట్ జోన్‌తో పాటు పలు జోన్లలోగల రైతులు కమీషనర్‌ను కలిసి తగు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కారం కానిచో రాష్ట్ర పరిశ్రమల శాఖ మాత్యులు కేటీఆర్‌ను కలిసి విన్నవించుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు కేన్ కమీషనర్‌ను కలిసిన వారిలో శీలం శ్రీనివాస్‌రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు..పిల్లలకు రక్షణ కవచాలు

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 22*

మండల పరిధిలోని అంజనాపురంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ప్రమీల, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్‌తో కలసి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ వ్యాది నిరోధక టీకాలు పిల్లల ఆరోగ్యానికి రక్షణ కవచాలు అని తెలియజేసారు. ప్రతి గర్భిణీ స్త్రీ ధనుర్వాతం రాకుండా రెండు సార్లు టిడి టెటానస్ , డిప్తిరియా వ్యాక్సిన్ వేయించుకోవాలని అపుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలంతా బిసి–జి, పెంటావాలెంట్, పోలీయో చుక్కలు, పిసివి వ్యాక్సిన్, రోటా వ్యాక్సిన్, జెఇ మిసిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌లను వేయించుకోవాలని తెలిపారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించటం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరిగి అంటువ్యాధులకు



గురికాకుండా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె పెద్ద పుల్లయ్య, ఎఎన్ఎంలు పద్మ, రాంబాబు, అంగన్వాడీ టీచర్లు సరస్వతీ,పార్వతీ , ఆశా కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



*గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యాసంవత్సరంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు దేవాలయంలో అర్చక వృత్తి కొనసాగిస్తున్న రామాయణం పవన్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతిచెందిన తోటి స్నేహితుడి కుటుంబానికి తోటి సేహితులు ఆర్థిక చేయూత అందించారు. శనివారం తోటి స్నేహితులు స్థానికంగా బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి 55వేల రూపాయలు అందించి, స్నేహం యొక్క గొప్పతనాన్ని నిరూపించారు. ఆదైర్యపడవద్దని, కానరాని లోకానికి చేరుకున్న మాస్నేహితుడి ఆత్మకు శాంతిచేకూరాలని ఆభగవంతుడిని కోరుకొంటు మాస్నేహానికి గుర్తుగా ఎల్లవేళలా అండగా నిలుస్తామని మనోధైర్యం అందించారు. స్నేహితుడి స్నేహాన్ని మరిచి పోకుండా కుటుంబానికి అండగా నిలుస్తు ఆర్థిక సహాయం అందించడటం పట్ల పలువురు, ప్రముఖులు ప్రశంసించి అభినందించారు. ఈకార్యక్రమంలో కత్తిరామకృష్ణ, వీరబత్తిని రాము, తాళ్ళూరి కొండల్‌రావు, వెంగళివేణు, జింకరవి, లావూద్య వీరన్న, తదితరులున్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణి



*గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:*

స్థానిక హరిజన చారీస్ ప్రాథమిక పాఠశాలలోని 1నుండి5వ తరగతి చదువుకుంటున్న 48మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ఏకరూపదుస్తులు, రెండవ విడత(పార్టు2) పాఠ్యపుస్తకాలను మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులు బి.వీరు,తో కలిసి పంపిణి చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని, నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూపదుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో విద్యనేర్చుకొని ఉన్నత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. బాల్యదశలో విద్యను పటిష్టంగా నేర్చుకొనేందుకు ఉపాధ్యాయులు విధిగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వీరేశం, కోఆప్షన్ సభ్యురాలు మసూధ, ఉపాధ్యాయులు వీరభద్రం, విద్యార్థులు, తదితరులున్నారు.




## 28న సీఐటీయూ మండల మహాసభకు రండి



*పెనుబల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

ఈ నెల 28వ తేదీన పెనుబల్లి మండలంలోని ఆర్‌కె. ఫంక్షన్‌హాల్‌లో జరిగే సీఐటీయూ మండల మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్‌రావు కోరారు. శనివారం వియం. బంజర్ గ్రామపంచాయితీ పరిధిలోని రింగ్ సెంటర్ నందు మిద్దే స్వామి అధ్యక్షతన వివిధ రంగాల సీఐటీయూ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, కార్మికులందరూ ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఆటో, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో హమాలి వర్కర్స్ అన్నపురెడ్డి లక్ష్మయ్య, చీపు వెంకటేశ్వరరావు, బుడ్డయ్య, గోవిందరావు, శ్రీను, భాష, బుర్రి వెంకటేశ్వరరావు, బెజవాడ పుల్లయ్య, నాగయ్య, చెన్నారావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపైనే పోరాటం

*కల్లూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పోరాటానికి నిరంతరం కృషిచేస్తానని టీఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. శనివారం కల్లూరు ఇమేజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన టీఎస్ యూటిఎఫ్ మండల సమావేశంలో ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాయల నాగేశ్వరరావు, కార్యదర్శిగా విజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా తీర్మానించి, ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల యూటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాల కేటాయింపు పూర్తి

*కల్లూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త*



కల్లూరులోని బాణాసంచ దుకాణాలు కేటాయింపు పూర్తైందని ఎస్సై కొండలరావు శనివారం తెలిపారు. నిబంధనల ప్రకారం ఆరు బాణాసంచా దుకాణా లకు అన్ని ఆధారాలతో, అనుమ తు లతో మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నిబంధలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల ముందు జాగ్రత్తలు పాటించాలని పెద్దలను కోరారు.

## టపాసుల దుకాణాల యజమానులు జాగ్రత్తలు పాటించాలి

*నర్సంపేట, ప్రభాతవార్త*

దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలోని అంగడి మైదానంలో టపాసుల దుకాణాలు నిర్వహించే యజమానులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏసిపి సంపత్‌రావు తెలిపారు. శనివారం స్థానిక దుకాణ సముదాయ స్థలంలో నిర్వాహకులచే సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దుకాణాదారులు టపాసులు పేలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని దుకాణాల పక్కన ఇసుక డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి వేళల్లో కాపాల దారులను నియమించాలన్నారు. క్రయ విక్రయాలు కొనసాగించే సమయంలో కొనుగోలు దారులతో మర్యాదపాటించాలని తెలిపారు. ఆయన పాటు సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, దుకాణ యజమానులు, ఏరుకొండ రవి, తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలగూడెం సర్పంచ్‌ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లును జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సస్పెండ్ చేసారు. ఈ మేరకు ఆయన సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. గువ్వలగూడెం గ్రామంలో క్రీడా ప్రాంగణం పనులు చేపట్టక పోవడం, 2022-23 సంవత్సరంకు గాను లక్ష్యం మేరకు మొక్కలు నాటక పోవడం వంటి అంశాల పట్ల సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018-సెక్షన్ 37(5) క్రింద మూడు నెలల కాలం పాటు సస్పెండ్ చేస్తున్నట్లు సదరు ఉత్తర్వులలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులలో గత ఆరు నెలలుగా సర్పంచ్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించాడని, మండల తహసీల్దార్ గువ్వలగూడెం గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం సర్వే నెంబర్ 178 నందు 0.20 గుంటల స్థలం కేటాయించినప్పటికి క్రీడా ప్రాంగణం పనులు చేపట్టలేదని ఆఉత్తర్వులలో చెప్పారు. అలాగే, తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా 2022-23 సంవత్సరంకు గాను లక్ష్యం మేరకు మొక్కలు నాటమని గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లును అనేకసార్లు కోరినను తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎంపిడివో కే. జమలారెడ్డి జిల్లా కలక్టర్‌కు ఫిర్యాదు చేసారు. దీంతో గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లుకు జిల్లా కలక్టర్ సంజాయిషీ కోరుతూ షోకాజు నోటీసు జారీ చేసారు. ఈ సంజాయిషీ నోటీసు పై సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు ఇచ్చిన సంజాయిషీ ఆమోదయోగ్యం లేదని భావించిన జిల్లా కలక్టర్ విపి గౌతమ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.



**-దళిత సర్పంచ్‌ను కావడం వల్లనే సస్పెండ్ చేసారు**

-రాజకీయ కక్షలలో భాగంగానే తాను దళిత సర్పంచ్ కావడం వలననే సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేసారని గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటే శ్వర్లు మీడియాకు తెలిపారు. క్రీడా ప్రాంగణం, మొక్కలు నాటలేదని సస్పెండ్ చేయడం సరికాదని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూమి లేనప్పుడు క్రీడా ప్రాంగణం ఎక్కడ నిర్మించాలి, ఉన్న భూమిని మైనార్టీ స్కూల్‌కు అధికారులు కేటాయించి బోర్డు పాతారని ఆయన చెప్పారు.




## చరిత్ర మరవని యోధుడు కొమురం భీం




*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
ఆదివాసి హక్కుల కోసం, స్వయం పాలన కొరకు అలుపెరగని పోరాటం చేసిన కొమురం భీం చరిత్ర మరవని యోధుడు అని నేలకొండపలి ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర విభాగం ఆధ్వర్యం లో కొమురం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటంకు డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్.వెంకట్రాజం, జానకిరామారావు, సిహెచ్.శ్రీనివాస్, మాధవి, కవిత, అనిత, కే.శ్రీనివాస్, ఎస్ఎం రఫీ, వాణి, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశమా...? సామాజిక తనిఖీయా..?

*-గందరగోళంలో ప్రజా ప్రతినిధులు- అధికారులు తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఒకేరోజు రెండు ప్రోగ్రాంలు*

*-ఎవ్వరు ఏం చేసినా స్పందించని జిల్లా అధికారులు*

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
తిరుపాలాయపాలెం మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారుల పని తీరు మాత్రం మారట్లేదు. ఎన్ని ఆరోపణలు చేసిన ఎన్ని ఫిర్యాదులు వచ్చినా... వారి తీరు మాత్రం మార్చుకోకుండా ఎవ్వరు ఎన్ని చెప్పినా మేము



తగ్గేదేలేనట్టుగా వాళ్ళ అవినీతికి పాల్పడుతూ వారి కింద పనిచేస్తున్న ఉద్యోగుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనిలో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించి 3సంవత్సరాల పంచాయితీ కార్యదర్శులకు బాద్యులు అప్పజెప్పి గ్రామాల



అభివృద్ధికి పాటుపడాలని నియమిసేనత వారు మాత్రం మొత్తం పనిలో చిత్తశుద్ధి లేకుండా పని చేస్తూ దొరికినంత దోచుకొని అవినీతికి పాల్పడినట్లు సామాజిక తనిఖీలలో తేలింది. ఇస్లావత్ తండాలో చేయ్యని పనులకు బిల్లులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీలో తేలింది. ఏళ్ళ తరబడి రైతులు నడుస్తున్న డొంక రహదారి క్రింద కాల్వ చూపించి డబ్బులు డ్రా చేసినట్లు సామాజిక దానిలో తేలింది. ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కానీ మండల అధికారులు వారు చేస్తున్న అక్రమాలకు సమర్ధించుకోవడం శోచనీయం. ఎంత కాలంగా పనిచేసిన అదికారులైన తప్పు చేసేనత చట్టం ముందు దోషులుగా నిలబడతారు. నిజం నిప్పులాంటిది. వారు ఎక్కడ పని చేస్తుననన అదికారులు వాళ్ళ కాలం ముగించుకొని వెళ్ళిన అవినతి బయటపడితే వారు రిటైర్‌నడ అయిన వారి కేసులు వారిని వెంటాడుతాయని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు



హాజరయ్యే రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ఒకే రోజు నిర్వహించడం వాళ్ళు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అని పలు రాజకీయ పార్టీ నాయకలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ అధికారులు ప్రజాధనంతో రూ. లక్షల జీతం తీసుకఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ మథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజల మెప్పుపొందాలి. తప్ప వారిని ఇబ్బంది పెట్టొద్దని వారు కోరారు.




## ఆయిల్బాల్స్ తయారు చేసిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
ప్రస్తుత వర్షాకాలంలో దోమల వృద్ధిని నివారించడానికి అవసరమైన ఆయిల్బాల్స్‌ను (నూనె బంతులు) శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ, ఎన్ఎస్ఎస్ విభాగం, ఇసివో క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, కళాశాల జువాలజీ విభాగం అధ్యాపకురాలు బి.కవిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్ఎం రఫీ, ఇసివో క్లబ్ ఇంచార్జ్ జానకిరామారావు, వైఎస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు మాధవి, సిహెచ్.శ్రీనివాస్, అనిత, వెంకట్రాజం, పాల్గొన్నారు.

# వ్య.కా.స రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో నగరం నందు జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. వ్యవసాయ కార్మిక మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు శనివారం మంగాపురంతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్బం గా మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి



రామిరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీన ఖమ్మంలో లక్ష మంది వ్యవసాయ కార్మికులతో గొప్ప ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం జరిగే బహిరంగసభలో ముఖ్యఅతిధిగా కేరళ ముఖ్యమంత్రి పిన్నరయ్ విజయన్ హజరౌతారని, అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ మహసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ, మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ, నాయకులు శివరాజు, కూరపాటి ప్రసాదు, డివైఎఫ్ఐ నాయకుడు నరిసింహరావు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రకు తరలి వెళ్ళిన కాంగ్రేస్ నేతలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఈ నెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించినుండంతో ఆపాదయాత్రలో పాల్గొనేందుకు సిఎల్పీ నాయకుడు మల్లు భట్టివిక్రమార్క, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు ఆధేశాల మేరకు టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నేలకొండపలి ్ల నుంచి కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు పెద్ద సంఖ్యలో బస్సులలో తరలి వెళ్ళారు. వెళ్ళిన వారిలో జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూరి

## వ్యవసాయ సబ్సిడీలు ఎత్తి వేసేందుకు పాలకుల కుట్ర

*నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*
వ్యవసాయ సబ్సిడీలు ఎత్తి వేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకెఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల విధానాల్లో భాగంగా పెరిగిన పంటల ఉత్పత్తి ఖర్చులతో అధిక వర్షాలతో రైతాంగం పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని ప్రతి రోజు ఏదో ఒక చోట ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పంటలు సందర్శనలు జరిపి రైతాంగ సమస్యలపై స్థానిక వ్యవసాయ శాఖ ఏవోలకు 28, 29 తేదిల్లో జెడ్పీలకు ఉన్నతాధికారులకు 31వ తేదిన వినతిపత్రాలు ఇచ్చి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వల్లెపు ఉపేందర్‌రెడ్డి, ు సింగతి సాంబయ్య పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### - మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆధ్వరర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ వినీత్ పాల్గొన్నారు. సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలు



వెలకట్టలేనిదని అన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీస్ అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని చెప్పారు,. పేద ప్రజలు, బాధితులకు సత్వర ఆన్యయం అందించడే ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజా నిర్మాణమే లక్ష్యంగా పనిచేసినప్పుడే వారి త్యాగానికి మనం



ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మొత్తం 130 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ స్వామి, సీఐలు రమాకాంత్, సత్యనారాయణ, రాజు, అబ్బయ్య, వసంత్ కుమార్, ఆర్‌ఐలు దామోదర్, కామరాజు, ఎస్సైలు, డాక్టర్ రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకల్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# పోస్టల్ బీమా పాలసీపై అవగాహన

### -పలువురు అధికారులకు,ఉద్యోగులకు పోస్టల్ బీమాపై సిబ్బంది అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పోస్టల్ శాఖ ద్వారా అమలయ్యే ప్రమాద భీమా పాలసీపై భద్రాచలం పోస్టల్ నార్త్ డివిజన్ ఏఎస్పీ సుశెందర్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెంమండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగస్తులకు శనివారం పాలసీపై అవగాహన కల్పించారు. ప్రమాద భీమా పాలసీలలో పోస్టల్ ప్రమాద భీమా పాలసీ ఉత్తమమైనదని వారు అవగాహన కల్పించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి,కార్యాలయ సిబ్బందికి, భీమాపై అవగాహన కల్పించి భీమా గురించి వివరించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అధికారులు మాట్లాడుతూ .. కేవలం రూ.399లతో రూ.10లక్షల ప్రమాద భీమా పొందవచ్చునని, తక్కువ ప్రీమీయంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని పోస్టల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్స్ దుర్గాప్రసాద్, గోపాల్, దుమ్ముగూడెం పోస్టల్ డీపీయం, ఎబీపీయంలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్యాంపులో సుమారు 130 మంది ఇన్సూరెన్స్ చేసినట్లు పోస్టల్ అధికారులు విలేకర్లకు తెలిపారు.



# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి



### - మణుగూరు పోలీస్‌శాఖ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22ః

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా సీటైప్ కాలనీ ఇల్లందుక్లబ్ నందు మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని అమలుచేస్తూ సమాజాన్ని సన్మార్గంలో పెడుతున్నది పోలీసులే అన్నారు. పోలీస్‌వృత్తి అనేక ఒత్తిడిలతో కూడుకున్నదని, పోలీసులు తమ వృత్తి ధర్మం కోసం కుటుంబాలను కూడా లెక్కచేయకుండా



పనిచేస్తున్నారని కొనియాడారు. పోలీసులు కొందరు కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అలాంటివారి త్యాగాలు గొప్పవని, వారి కుటుంబాలను సరైన రీతిలో గౌరవించడం మన విధి అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం సీఐలు ముత్యం రమేష్, బి.రాజగోపాల్, శ్రీనివాస్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మెరిట్ ప్రకారం ఉపాధ్యాయులను పంపించాలి

### -ఇంచార్జ్ ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్

భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :



కొత్తగా నిర్మిస్తున్న గురుకుల, ఎంఆర్ఎస్ పాఠశాలకు మెరిట్ ప్రకారము ఉపాధ్యాయులను పంపించాలని ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్ సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. శనివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం ప్రిన్సిపాల్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించే గురుకులం కళాశాలకు గురుకులంలో పనిచేసే వారికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వాలని, అలాగే బాలికల కళాశాలలో మహిళ అధ్యాపకులు, బాలుర కళాశాలలో పురుషులను మాత్రమే నియమించాలని, ఇటీవల జూనియర్ లెక్చరర్ల పోస్టుల కొరకు అప్లై చేసుకొని నియమితులైన వారిని తప్పని సరిగా ఆయా కళాశాలలో నియమించాలని, ప్రస్తుతం కళాశాలలో ఖాళీ అయిన పోస్టులను కూడా త్వరలో భర్తీ చేస్తామని ఆయన అన్నారు. ఇంత వరకు గురుకులం పాఠశాలలో, కళాశాలలో పనిచేసి వెళ్ళిపోయిన వారి జాబితా తయారుచేసి తనకు అందించాలని, ఆ తర్వాత అదే కళాశాలలో పనిచేస్తున్న వారికి మెరిట్ ప్రకారము ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఏదిఏమైనా ప్రస్తుతం గురుకుల కళాశాల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల చదువు పట్ల సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అన్నారు. కొత్తగా నిర్మించే కళాశాలలో సంబంధిత కమిటీల ఆధారంగా వారు సూచించిన దాని ప్రకారం లెక్చరర్లను నియమిస్తామని ఆయన తెలుపుతూ ముఖ్యంగా మెరిట్ ప్రకారము మాత్రమే పరిగణలకు తీసుకొని సంబంధిత అధ్యాపకులను నియమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ ఆశోక్ కుమార్, సుదిమల్ల, గుండాల, దమ్మపేట, భద్రాచలం, కిన్నెరసాని ప్రిన్సిపాల్‌లు అరుణ్ కుమారి, హరికృష్ణ, శ్యాం కుమార్, దేవదాస్, రవికుమార్, ఖమ్మం ఎస్ఓఈ ప్రిన్సిపాల్ బాలస్వామి, గురుకులం పరిపాలన అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలి

### -ఐటిడిఏ పీవోకు వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే వీరయ్య



భద్రాచలం, ప్రభాతవార్త :

నాలుగు రాష్ట్రాల పేద ప్రజలకు ఆరోగ్య అత్యవసర సమస్యలకు అవసరమైనటువంటి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులను, సిబ్బంది కొరత గురించి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా ఐటిడిఏపీవో గౌతమ్‌పోట్రును కలిసి వివరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రితో, ప్రభుత్వ పెద్దలతో చర్చించి ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వైద్యులను, సిబ్బందిని వెనువెంటనే నియమించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. ఈ తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధి లేదని, ఎందుక ఇక్కడి ప్రాంత ప్రజలు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో విలవిలలాడిపోయారని, దీనికి తోడు అకాల వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలి ఏజెన్సీ ప్రాంత వాసులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత వల్లనే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళి అక్కడ ఫీజులు కట్టలేక అప్పుల పాలవుతున్నారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నిద్రమద్దు వదిలి నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్నటువంటి భద్రాచలం ప్రభుత్వాసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించి వైద్యులను, సిబ్బందిని వెనువెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అద్యక్షులు రాసమళ్ళ రాము, రాగం సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరంభీం జయంతి వేడుకలు

### -నివాళులు అర్పించిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం కొమరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని కొమరంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, మడకం రామారావు, సోడి జ్యోతి, సోడి కొండయ్య, సోడి తిరుపతిరావు, తెల్లం భీమరాజు, భూక్యా చందు, మట్టా వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, కణితి లక్ష్మణ్, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.